# భూ తగాదా రక్తపాతం



వదిన గొంతు కోసిన మరిది

పాలడుగు గ్రామంలో దారుణం

తీవ్ర గాయాలతో నిమ్స్‌కు తరలింపు..

పరిస్థితి విషమం కుటుంబ

విభేదాలే ఘర్షణకు కారణమని

గ్రామస్తుల వాంగ్మూలం

3లో

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 25, ఫిబ్రవరి 2026 16 పేజీలు





రైతు భరోసాపై అనిశ్చితి

క్యాబినెట్లో చర్చకు రాని రైతు భరోసా

పెట్టుబడులకు తప్పని వెతుకులాటలు

సాయం రాక సాగు సంక్షోభం.. అప్పుల బాటలో రైతు

ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురుచూపులు

రైతు భరోసా అమలుపై సందిగ్ధం.. రైతుల్లో ఆందోళ

# ఆశలు అడియాసలేనా..!

2లో

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : రైతులకు పెట్టుబడి భరోసా కల్పించాల్సిన"రైతు భరోసా" పథకం అమలుపై స్పష్టత లేకపోవడంతో జిల్లాలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రైతు భరోసా అంశం చర్చకు రాకపోవడం రైతులను తీవ్ర నిరాశకు గురిచేసింది. పెట్టుబడి సాయం అందుతుందన్న ఆశతో ఎదురు చూస్తున్న రైతులు ఇప్పుడు అప్పుల కోసం ప్రైవేట్ వ్యక్తుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.



2లో

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు...

హాజరు కానున్న 16,178 మంది విద్యార్థులు

జిల్లా వ్యాప్తంగా 30 పరీక్ష కేంద్రాలు

లేటుగా వచ్చిన లోనికి అనుమతి

పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు

డీఐఈఓ భాను నాయక్

సూర్యాపేట బ్యూరో, ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త) : జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) భాను నాయక్ తెలిపారు. జిల్లాలో వ్యాప్తంగా 16,178 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.



నీటి హక్కుల విషయమై మాట్లాడే....

నైతిక హక్కు కోల్పోయిన

# బిఆర్ఎస్

2లో

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : కృష్ణానది జలాల అంశంలో తెలంగాణ రాష్ట్ర నీటి హక్కుల విషయంలో గత ప్రభుత్వం చారిత్రక ద్రోహానికి పాల్పడిందని, నీటి హక్కుల గురించి మాట్లాడే నైతిక హక్కు భారత రాష్ట్ర సమితికి లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గం లోని హుజూర్నగర్, పాలకీడు మండలాలలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం తప్పిదం వల్ల దక్షిణ తెలంగాణ ప్రాంత రైతాంగం నీటి కొరతతో పడరాని పాట్లు పడ్డారని మంత్రి ధ్వజమెత్తారు. జాన్పాడ్ గ్రామంలో నిర్మిస్తున్న జవహర్ జాన్ పహాడ్ ఎత్తిపోతల పథక పనులను మంత్రి సమీక్షించారు. కృష్ణానది సాక్షిగా నదీ జలాల అంశంలో తెలంగాణకు చెందాల్సిన నీటిబొట్టును వదులుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

కృష్ణాజిల్లాలో చుక్క నీటిని వదులుకోము

ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

మార్చిలో సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# ఆశలు అడియాసలేనా..!

**రైతు భరోసాపై అనిశ్చితి**

**క్యాబినెట్లో చర్చకు రాని రైతు భరోసా**

**పెట్టుబడులకు తప్పని వెతుకులాటలు**

**సాయం రాక సాగు సంక్షోభం.. అప్పుల బాటలో రైతు**

**ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురుచూపులు**

**రైతు భరోసా అమలుపై సందిగ్ధం.. రైతుల్లో ఆందోళ**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : రైతులకు పెట్టుబడి భరోసా కల్పించాల్సిన "రైతు భరోసా" పథకం అమలుపై స్పష్టత లేకపోవడంతో జిల్లాలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రైతు భరోసా అంశం చర్చకు రాకపోవడం రైతులను తీవ్ర నిరాశకు గురిచేసింది. పెట్టుబడి సాయం అందుతుందన్న ఆశతో ఎదురు చూస్తున్న రైతులు ఇప్పుడు అప్పుల కోసం ప్రైవేట్ వ్యక్తుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

**పెట్టుబడుల కోసం రైతుల వెతుకులాట....**

యాసంగి సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచిపోతున్న నేటికీ సేద్యానికి అందాల్సిన పెట్టుబడి సాయం అందకపోవడంతో సాగు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంది , ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు గణనీయంగా పెరిగాయి. అయితే ప్రభుత్వం నుంచి పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకులు, సహకార సంఘాల నుంచి రుణాలు ఆలస్యంగా మంజూరు కావడం కూడా రైతుల సమస్యలను మరింత పెంచుతోంది. జిల్లాలోని అనేక గ్రామాల్లో రైతులు పెట్టుబడుల కోసం ప్రైవేట్ అప్పులపై ఆధారపడుతున్నారు. అధిక వడ్డీతో అప్పులు తీసుకోవడం వల్ల రైతులపై అదనపు భారం పడుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో సుమారుగా 21.79 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణానికి సంబంధించిన 9.21 లక్షల మంది రైతులకు గానుసుమారుగా 11వందల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేయాల్సి ఉంది.

**అప్పుల బాటలో రైతు , పెరుగుతున్న ఆందోళన....**

పెట్టుబడి సాయం లేకపోవడంతో చిన్న, సన్నకారు రైతులు అత్యంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కొందరు రైతులు తమ భూములను తాకట్టు పెట్టి రుణాలు తీసుకుంటుండగా, మరికొందరు పంటలు వేయాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారు. పంట సాగు ఆలస్యం అవుతుండటంతో దిగుబడులపై ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూపులు...**

రైతు భరోసా పథకంపై ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకుని పెట్టుబడి సాయం విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతు సంక్షేమం కోసం ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయకపోతే వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని రైతు సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. జిల్లాలో వేలాది మంది రైతులు ఈ పథకం అమలుపై ఆశలు పెట్టుకున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేకపోవడం రైతుల్లో నిరాశను పెంచుతోంది. ఇది ఇలా ఉంటే 2018 ఖరీఫ్ సీజన్ లో ప్రారంభమైన రైతు భరోసా నిధులు ఎటువంటి కొర్రీలు లేకుండా రైతులకు సకాలంలో చేతినిండా పెట్టుబడి సాయం అందుతూ వస్తుంది. ఇప్పటికే 2024 25 వానకాలం రైతు భరోసా నిధులను అన్నదాతలకు ఎగనామం పెట్టారు. గత వానకాలం సీజన్ లో యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,33,418 మంది రైతులకు గాను 306.46 కోట్ల నిధులను రైతు భరోసా నిధుల కింద రైతుల ఖాతాల్లో జమ చేశారు . యాసంగి సీజన్ ప్రారంభమై నెలలు గడిచిపోతున్న పెట్టుబడికి చేతిలో చిల్లిగవ్వలేక అన్నమో రామచంద్ర అంటున్న అన్నదాతలకు ఆపన్న హస్తము అందించి ఆదుకోవాల్సిన పాలకులు నిధుల విడుదలపై సానుకూలత చూపకపోతుఉండడంతో వ్యవసాయ రైతు కుటుంబాల నుంచి సర్వత్ర విమర్శలు వెలువెత్తుతూనే ఉన్నాయి.



# నీటి హక్కుల విషయమై మాట్లాడే....

**నైతిక హక్కు కోల్పోయిన బిఆర్ఎస్**

**కృష్ణాజిల్లాలో చుక్క నీటిని వదులుకోము**

**ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**

**మార్చిలో సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : కృష్ణానది జలాల అంశంలో తెలంగాణ రాష్ట్ర నీటి హక్కుల విషయంలో గత ప్రభుత్వం చారిత్రక ద్రోహానికి పాల్పడిందని, నీటి హక్కుల గురించి మాట్లాడే నైతిక హక్కు భారత రాష్ట్ర సమితికి లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గం లోని హుజూర్నగర్, పాలకీడు మండలాలలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం తప్పిదం వల్ల దక్షిణ తెలంగాణ ప్రాంత రైతాంగం నీటి కొరతతో పడరాని పాట్లు పడ్డారని మంత్రి ధ్వజమెత్తారు. జాన్బాడ్ గ్రామంలో నిర్మిస్తున్న జవహర్ జాన్ పహాడ్ ఎత్తిపోతల పథక పనులను మంత్రి సమీక్షించారు. కృష్ణానది సాక్షిగా నదీ జలాల అంశంలో తెలంగాణకు చెందాల్సిన నీటిబొట్టును వదులుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నీటిపారుదుల రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు ధాన్యం దిగుబడిలో నమోదైన రికార్డు అందుకు నిదర్శనం అన్నారు. నీటి హక్కుల విషయంలో నిర్లక్ష్యం చేసిన దశాబ్దకాల గత ప్రభుత్వ పాలనను చీకటి దశగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర విభజన అనంతరము కృష్ణా జలాల విషయంలో చేసిన తాత్కాలిక ఏర్పాట్లలో నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం విభజిత ఆంధ్రప్రదేశ్కు కేటాయించిన 811 టీఎంసీలలో 66:34 నిష్పత్తిలో నీటి కేటాయింపుల ఒప్పందం కుదుర్చుకున్నారని అంటే విభజిత ఆంధ్రప్రదేశ్కు 512 టీఎంసీలు తెలంగాణ రాష్ట్రానికి కేవీపీ 299 టీఎంసీల కేటాయింపులకే ఆ ప్రభుత్వం అంగీకరించిందని ఆయన విమర్శించారు. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ నిర్వహించిన సమావేశంలో ఈ అంగీకారానికి ఆమోదముద్ర వేసిన గత ప్రభుత్వ పాలకులు తెలంగాణ రైతాంగాన్ని ఎడారి పాలు చేసి ద్రోహం చేశారని ఉత్తం మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి న్యాయబద్ధంగా చెందాల్సిన వాటా గురించి కృష్ణ వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ తో పాటు కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు, సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం వద్ద బలమైన వాదనలు వినిపిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువ కృష్ణా జలాలను వినియోగించుకున్నట్లు దీంతో సాగు విస్తీర్ణం పెరిగి ధాన్యం దిగుబడి పెరిగిందన్నారు. 2028 నాటికి కృష్ణా బేసిన్ లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయడం ప్రభుత్వ కర్తవ్యం అన్నారు. 15వేల ఎకరాలకు సాగునీరు అందించే రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథక పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. గడువులోగా జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. 650 కోట్లతో నిర్మాణంలో ఉన్న జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణ పనులను స్థలాన్ని సందర్శించి పనుల పురోగతి నాణ్యత ప్రమాణాలపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాజకీయ ప్రయోజనాలను ఆశించకుండా రైతులకు సేవ చేసేందుకు సాగునీరు అందించేందుకు ఈ స్కీం తీసుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. ఒకప్పుడు జాన్ పాడు దర్గా వద్ద తాగేందుకు మంచినీరు ఉండేది కాదని ఆ తర్వాత కృష్ణా నది నుంచి పైపు లైన్ వేయించి తాగునీరు సరఫరా చేయించానని చివరి భూములకు కూడా నీరు అందే విధంగా ఇంజనీర్ల వెంట పడుతున్నట్లు పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదన్నారు. హుజూర్నగర్ రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ గృహ ప్లాట్లను రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తో కలిసి మంత్రి పరిశీలించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ గృహాల నిర్మాణము జరుగుతుందని పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవము చేయించనున్నట్లు తెలిపారు. గృహాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. 2011లో తాను గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గృహ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం గత ప్రభుత్వము ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను మధ్యలోనే వదిలేసి డంపింగ్ యార్డ్ మాదిరిగా మార్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తన పట్టుదలతో పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. తన చిరకాల స్వప్నం నెరవేరనుందన్నారు. ఒక ప్లాటుకు ఆరు లక్షలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. 75 కోట్లతో అంతర్గత రోడ్లు విద్యుత్ సౌకర్యం తాగునీరు డ్రైనేజీ సౌకర్యము కల్పిస్తున్నట్లు తెలిపారు. పనులు కూడా పూర్తయ్యాయన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో మంత్రి మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా ముందుకు సాగుతున్నాయని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. అభివృద్ధిలో రాజీ పడేది లేదన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని అన్నారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు...

**హాజరు కానున్న 16,178 మంది విద్యార్థులు**

**జిల్లా వ్యాప్తంగా 30 పరీక్ష కేంద్రాలు**

**అన్ని ఏర్పాటు పూర్తి చేసిన అధికారులు**

**లేటుగా వచ్చిన లోనికి అనుమతి**

**పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు**

**డీఐఈఓ భాను నాయక్.**

సూర్యాపేట బ్యూరో, ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త) : జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) భాను నాయక్ తెలిపారు. జిల్లాలో వ్యాప్తంగా 16,178 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ 6,609 మంది, సెకండ్ ఇయర్ 6,479 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అదేవిధంగా ఒకేషనల్ కోర్సులో ఫస్ట్ ఇయర్‌కు 1,579 మంది, సెకండ్ ఇయర్‌కు 1,511 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 30 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 16వ తేదీ వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ప్రతి కేంద్రంలో కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకున్నారు. మొత్తం 30 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 30 మంది డిపార్ట్మెంటల్ అధికారులు నియమించబడ్డారు. అదనంగా రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణ నిర్వహించనున్నాయి. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ఉండేందుకు 850 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని, ఆలస్యంగా రాకుండా ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో 5 నిమిషాల వరకు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను కేంద్రంలోకి అనుమతించనున్నట్లు స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఇప్పటికే 30 కేంద్రాలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను మూడు రోజుల ముందుగానే ఆయా పరీక్ష కేంద్రాల పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లకు కట్టుదిట్టమైన భద్రత మధ్య తరలించారు. పరీక్ష ప్రారంభానికి అర్ధగంట ముందు సంబంధిత కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు చేరేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని, పరీక్షా నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే ఆత్మవిశ్వాసంతో, ఒత్తిడి లేకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పరీక్షా కేంద్రాల వద్ద గుంపులుగా నిలవకుండా సహకరించాలని కోరారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని డీఐఈఓ భాను నాయక్ తెలిపారు. ఇంటర్ పరీక్షలకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా సమీప పరీక్షా కేంద్రాధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నందున విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. త్నీ : సమయపాలన పాటిస్తూ ప్రతి ప్రశ్నకు సమాధానం రాయాలి. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్. సమయపాలన పాటిస్తూ ప్రతి ప్రశ్నకు సమాధానం రాయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ విద్యార్థులకు సూచించారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఐదు నిమిషాల ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. హాల్ టికెట్, అవసరమైన పత్రాలు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి సమాధానాలు రాయాలన్నారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని హెచ్చరించారు. అక్రమాలకు తావులేకుండా నిబంధనలు కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు ధైర్యం చెప్పాలని, జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



# రజకులపై దాడి సిగ్గుచేటుఘటనలో చిన్నారి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**మునగాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**

దేవాలయ దర్శనానికి వెళ్లిన రజక కులానికి చెందిన కుటుంబం పై రెడ్డి కులానికి చెందిన అగ్రవర్ణాల దాడి చేసి రెండు నెలల పసిపాప మరణానికి కారణమైన సంఘటన ద్వారా మానవ సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని, మునగాల గ్రామానికి చెందిన రజక సంఘం కమిటీ సభ్యులు , రాజకీయ పార్టీల నాయకులు ఆవేదనని వ్యక్తం చేశారు, సోమవారం రాత్రి మండల కేంద్రంలోని స్థానిక రజకుల కాలనీ లో మునగాల రజక సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతరలో రజక కుటుంబం పై జరిగిన అమానుష దాడి సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు .చిన్నారి పాపకు



శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు, ఈ సందర్భంగా కుమ్మెర ఘటనలో ప్రాణాలు కోల్పోయిన పసిపాప చిత్రపటాలని ఒక చేత పట్టుకొని, మరొక చేతిలో కొవ్వొత్తులు వెలిగించి చిన్నారి పాప ఆత్మకు శాంతి కలగాలని అన్నారు.ఇంతటి ఘోరమైన సంఘటనకు కారణమైన నలుగురు రెడ్డి కులస్తులను తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపాలని, స్థానిక ఎస్సై, సీఐ ని ఉద్యోగం నుంచి పూర్తిస్థాయిలోడిస్మిస్ చేయాలన్నారు.బిడ్డను కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న పాప కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారాం,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ , వేట శివాజీ,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం వినోద్, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వేటఅశోక్, జనసేన గ్రామ శాఖ నాయకులు పసుపులేటి సందీప్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జి శివ, రజక సంఘం కమిటీసభ్యులు తంగేళ్లపాపారావు, నాగరాజు వెంకన్న,సాంబశివరావు, ,సందీప్,భరత్, అఖిల్, మంగయ్య, ఇస్తారి, బిఆర్ఎస్ పార్టీనాయకులు నాగబాబు,రాజేష్ , గురుమూర్తి,వెంక య్యపలువురు రజక సంఘం మహిళలు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరి పొలాలు



**నడిగూడెం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

మండలంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాల్లో వరి పొలాలు నీట మునిగాయి. చిరు పొట్ట దశలో ఉన్న వరి పొలాలు నీట మునగడంతో రైతులు నష్టపోయారు. నడిగూడెం, రామాపురం, చాకిరాల, రత్నవరం, శ్రీరంగాపురం, సిరిపురం తదితర గ్రామాలలో భారీ వర్షం వరి పొలాలకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. వరి పొలాలపై వరద నీరు ప్రవహించింది. వ్యవసాయ శాఖ అధికారులు జరిగిన నష్టాన్ని పరిశీలించి పరిహారం అందించాలని రైతుల కోరుతున్నారు.

## రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేస్తాం.

**చింతలపాలెం (ప్రభాత వార్త) ఫిబ్రవరి 24:**



రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తిచేసి 14 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు చేపడతామని రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దొండపాడు గ్రామంలో రూ. 324 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ను సందర్శించి, పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ప్రజల అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా, గతంలో చేసినటువంటి అభివృద్ధి పనులను గుర్తు చేశారు. పనులను వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం చేయవద్దని అధికారులకు సూచించారు.

భద్రత లోపలపై మంత్రి అసంతృప్తి :

శివగంగా లిఫ్ట్ వద్ద కాపర్ వైర్ దొంగలింపబడినట్లు రైతులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా అక్కడ పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ గార్డును తొలగించాలని అధికారులకు మంత్రి తెలిపారు. అదేవిధంగా కేసును త్వరగా చేదించి నిందితులను పట్టుకోవాలని డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి ఆదేశించారు. లిఫ్ట్ కు సంబంధించిన వ్యవస్థలో భాగంగా రైతులు కూడా బాధ్యత యుక్తంగా ఉండాలని, రైతులు సమన్వయంతో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఈ రమేష్ బాబు, ఈఈ కిషోర్, ఏఈ శ్రీనివాసరావు, డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ సూరయ్య, ఎస్ఐ సందీప్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండారెడ్డి, మండల్ నాయకులు చిలకల శ్రీనివాసరెడ్డి, ఇంద్రారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సహకరించండి



**చిలుకూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**

మండలంలోని వార్డు సభ్యులు ఆయా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎంపీడీవో గిరిబాబు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వార్డు సభ్యుల అవగాహన( శిక్షణ) కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వార్డు సభ్యులు తమ విధులను తెలుసుకొని బాధ్యతతకు అనుకూలంగా పనిచేయాలన్నారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులకు బాధ్యతలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ముక్కపాటి నరసింహారావు, టిఓటిలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు



**నడిగూడెం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెంలో నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. మంగళవారం ఇన్విజిలేటర్ల సమావేశాలు నిర్వహించి పలు సూచనలు చేశారు. మాస్కాపింగు జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇంటర్ బోర్డు అధికారులు జారీచేసిన నియమ నిబంధనలు పాటిస్తూ పరీక్షలు నిర్వహించాలన్నారు. అర్ధ గంట ముందు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల్లో తగిన సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ లు సిహెచ్. వాణి, విజయ్ నాయక్, డి ఓ లు నరసింహారాజు, రవి తదితరులు పాల్గొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు.

## కోదాడ వార్త




## ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు.....



**కోదాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**

ప్రపంచానికి అక్షర జ్ఞానాన్ని పంచేందుకు ప్రింటింగ్ ప్రెస్ యంత్రాన్ని కనిపెట్టిన జాన్ గూటెన్ బర్గ్ సేవలు చిరస్మరణీయమని కోదాడ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి కొనియాడారు. మంగళవారం ప్రింటర్స్ డే సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గూటెన్ బర్గ్ చిత్రపటానికి అసోసియేషన్ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజ అభివృద్ధిలో ముద్రణ రంగం కీలక పాత్ర పోషిస్తోందని, కార్మికులు మరియు యజమానులు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.ప్రింటింగ్ ప్రెస్ రంగంపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం సభ్యులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, కోశాధికారి చంద్రారెడ్డి, సంఘ సభ్యులు సాయి సిరి రమేష్, వెంకటేశ్వరరావు సుంకు శ్రీను, దాసరి శ్రీను, జీవన్, శరత్, సురేష్, సైదులు, కన్నయ్య, చారి,రమేష్, శన్ను తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు పెన్నులు పంపిణీ



**మునగాల , ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

:పుస్తకాలు ,పెన్నులను విద్యార్థుల కు సీతానగరం గ్రామ ఉపసర్పంచ్ వరికుప్పల ఎల్లయ్య అందించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యార్థులు విద్య పట్ల ఇష్టంతో విద్యను అభ్యసించాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న 1తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేసి తమ వంతు సహకారాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, పాఠశాల క్లాస్ టీచర్ వెంకటేశ్వర్లు కార్యదర్శి నవిత పుల్లూరు ఉపేందర్ ,పడిశాల నాగ రాజు , పడిశాల ఉదయ్ విద్యార్థిని ,విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో యశ్వంత్ కు గోల్డ్ మెడల్

**చిలుకూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**



హైదరాబాదులోని ఎల్బీనగర్ స్టేడియంలో ఈనెల 22, 23న జరిగిన రాష్ట్రస్థాయి సీఎం కప్పు వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో చిలుకూరు గ్రామానికి చెందిన ఎడవల్లి యశ్వంత్ గౌడ్ 110 కేజీల విభాగంలో స్నా చ క్లీన్ అండ్ జర్కు మొత్తం కలిపి 290 కిలోల బరువు ఎత్తి మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందని యశ్వంత్ తండ్రి ఎడవల్లి పుల్లారావు తెలిపారు. అంతేకాకుండా వెయిట్ లిఫ్టింగ్ ఈవెంట్లో అత్యధిక బరువు ఎత్తిన ప్లేయర్గా స్టేట్ ఛాంపియన్ గా యశ్వంత్ గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా యశ్వంత్ గౌడ్ ను వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముక్కిరి శృతి రావు సన్మానించారు. ఈ సందర్భంగా చిలుకూరు గ్రామానికి చెందిన వివిధ నాయకులు, ప్రజలు, యశ్వంత్ ను అభినందించారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శనీయం

**త్రిపురారం,ఫిబ్రవరి 24. ప్రభాతవార్త:.**

గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ జీవితం భావితరాలకు ఆదర్శమని ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి అన్నారు. సంత్ సేవలాల్ 287వ జయంతి సందర్భంగా మంగళవారం మండలంలోని లోక్యతండ గ్రామంలో స్థానిక సర్పంచ్ నేనావత్ జ్యోతి కాంతారావు ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ తో కలిసి పాల్గొన్న ఆయనకు గిరిజన సంప్రదాయ నృత్యా లతో ఘన స్వాగతం పలికిన గిరిజనులు వారికి సంప్రదాయ దుస్తులు ధరింపజేసి భోగ్ బండార్ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఉద్ధరణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మ రనీయమని, నీతి, నిజాయితీ, నైతికత,ధర్మం లాంటి ధర్మ మార్గాలను సమాజానికి ఉద్బోధించిన మహనీయుడన్నారు. సమాజంలో గిరిజనులు వెనుక బాటు తనాన్ని రూపుమాపేందుకు వారిని చైతన్యపరిచి సమాజంలో వారు ముందు నడిచేలా గొప్ప ఆలోచన



విధానాన్ని పంచాడన్నారు. ఆయన మార్గం అనుకరణీయమని, బోధనలు పలువురికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీదేవి రాజు, ధనావత్ బిచ్చు నాయక్, రాయి న బో యిన పుల్లయ్య యాదవ్, మాజీ సర్పంచ్ హనుమంతు నాయక్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**త్రిపురారం, ఫిబ్రవరి 24. ప్రభాతవార్త:.**

పశువులు, జీవాలకు సో కే వివిధ రకాల వ్యాధుల నివారణకు పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ చందూరి నాగేంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని కామారెడ్డి గూడెం పశు వైద్యశాలలో పశుగణాభివృద్ధి సంస్థ !! పశుసంవర్ధకశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ పాపగంటి సుష్మగిరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రధానమైన పశుసంపద పరిరక్షణకు అప్రమత్తతో కూడిన అవగాహనతో వ్యాధులను నివారించవచ్చన్నారు. ఈ



పశు వైద్య శిబిరంలో 80 గేదెలకు వివిధ రకాల వ్యాధులను గుర్తించి వైద్యం అందించడంతో పాటు 40 గోడలకు నట్టాల నివారణ మందులను తాపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, కనగంటి మారయ్య, ఉప సర్పంచ్ ఇరుగు దిండ్ల ధనమ్మ, పశు వైద్యారోగ్య సిబ్బంది రామకోటి, రాహుల్, సూపర్ వైజర్ శివారెడ్డి, గోపాల మిత్రలు ఎం సైదులు, సింగం శ్రీను తదితరులున్నారు.

## విద్యార్థులు సైన్స్ దృక్పథాన్ని పెంచుకోవాలి

**గుర్రంపోడు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

: ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం గుర్రంపోడు తెలంగాణ మోడల్ స్కూల్ లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్ సెమినార్ లో మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నప్పటికీ సమాజం ఇంకా మూఢవిశ్వాసాలను చేతబడి బాణామతులను బలంగా నమ్ముతున్న వారు ఇప్పటికీ ఉన్నారని, వారిలో చదువుకున్న వారు కూడా ఉండటం దురదృష్టకరమన్నారు. రేపటి తరానికి ప్రతినిధులైన మీరంతా శాస్త్ర దృక్పథంతో ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు. పుస్తక పరిజ్ఞానంతో కాకుండా సమాజంలో కనిపించే ప్రతి అంశంపై కలిగి ఉన్నప్పుడే చక్కటి పౌరులుగా ఎదగగలుగుతారని పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రతి ఏటా నిర్వహించే చెకుముకి పరీక్షలో జిల్లా నుంచి పాతిక వేల మంది కంటే అధికంగా పాల్గొంటున్నారని చెప్పారు. జిల్లా కార్యదర్శి చేపూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ దయ్యం భూతం దేవుడు అనకుండా



అందులో కనిపించే సైన్స్ ను గుర్తించాలని చెప్పారు చెకుముకి అంటే ఆదిమానవుడు తొలినాళ్లలో మంటను పుట్టించడానికి చెకుముకి రాళ్లను ఉపయోగించినందుకు ఆ పదాన్ని చెకుముకి దినపత్రికకు పెట్టినట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈ రాగిణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జానవిజ్ఞాన వేదిక ప్రచురణలు, క్యాలండర్ ఆవిష్కరించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు 10,000 విరాళం అందజేసిన మాజీ ఎంపీపీ

**గుర్రంపోడు,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

:గుర్రంపోడు మండల కేంద్రంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి నవమ వార్షికోత్స వ కళ్యాణ మహోత్సవం జాతర, బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో గుర్రంపోడు మండల మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి కళ్యాణ మహోత్సవం నిమిత్తం 10,000 రూపాయల విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలో దేవాలయాల వార్షికోత్సవాల నిర్వహణ అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ జాల



పెద్ద సత్తయ్య యాదవ్, వైస్ చైర్మన్ వెలుగు బిక్షం,దేవాలయ కమిటీ సభ్యులు పోలేపల్లి భద్రయ్య, మేడి వెంకన్న,రావుల సైదులు(ఆర్.ఎస్)గౌడ్,తగుళ్ల వెంకటయ్య, కమతం శ్రీనివాస్ రెడ్డి,ఇటికాల శేషయ్య,వెలుగు జలంధర్,పోలేపల్లి నరసింహ, పోలేపల్లి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:**

అనుముల మండలం కాశవారిగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచిగా షేక్ రిజ్వాన్, పంచాయతీ కార్యదర్శిగా షేక్ రజియా, మండల విద్యాధికారిగా షేక్ ఆదామ్ ప్రధానోపాధ్యాయులుగా షేక్ యాసీన్, పీఈటీగా షేక్ జునైద లు వ్యవహరించారు. అనంతరం మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమాతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ షేక్ కరీం, ఉప సర్పంచ్ షేక్ ఇమామ్, ఉపాధ్యాయురాలు ఉప్పల రేణుక, యాస వసంత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ లో ప్రతిభ కనబరిచిన మధు

**త్రిపురారం,ఫిబ్రవరి 24. ప్రభాతవార్త:.**



మండల కేంద్రానికి చెందిన జెర్రిపోతుల మధు సీఎం కప్ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో బంగారు పతకం సాధించినందుకు నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి శాలువా కప్పి అభినందించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య ఆధ్వర్యంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల వెంకట్ రెడ్డి, పాక్స్ మాజీ చైర్మన్ అనుముల నర్సి రెడ్డి అనంతరెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి నరేష్ లతో బంగారు పతక విజేత మధుని రఘువీర్ రెడ్డి తో కలిపించడంతో ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలోపి బి రవి, జెర్రిపోతుల నాగయ్య తదితరులు ఉన్నారు

## ఐదో రోజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఇంటింటి సర్వే



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:**

హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయ సేవా పథకంలో భాగంగా ఐదవరోజు మంగళవారం అనుముల మండలం పాలెం, ఇబ్రహీంపేట గ్రామాల్లో ఇంటింటి సర్వే ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు ఉచిత విద్యుత్, రేషన్ కార్డు, ఆరోగ్య సమస్యలపై సర్వేను నిర్వహించి తెలుసుకున్నారు. అదేవిధంగా వ్యవసాయ క్షేత్రం సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడారు. వ్యవసాయ, పశుపోషణ పద్ధతులు సాగు విధానాల గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. వ్యవసాయం చేస్తే రైతుల ఎదుర్కొనే కష్టాలు, వాతావరణ ప్రభావాలు, నేటి కొరత వంటి సమస్యలను రైతులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కాంతయ్య, సిహెచ్ రాజు, గ్రామ రైతులు, గ్రామ పెద్దలు ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 9 తులాల బంగారు ఆభరణాలను దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తి

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 24:**

గుర్తుతెలియని వ్యక్తి 9తులాల బంగారు ఆభరణాలను అపహరించిన ఘటన నాగార్జునసాగర్ లో చోటుచేసుకుంది.స్థానిక ఎస్.ఐ ముత్తయ్య తెలిపిన వివరాలప్రకారం సోమవారం 23వ తేదీన ఉదయం 11 గంటలకు పైలాన్ కాలనీకి చెందిన కొమ్ము రాహెల్ కుమారి తన దగ్గర ఉన్న 9తులాల బంగారు ఆభరణాలను బ్యాంకులోని లాకర్ లో భద్రపరుచుటకు పైలాన్ కాలనీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ)బ్యాంకు కు వెళ్లి తన వెంట తెచ్చుకున్న బ్యాగును పక్కన పెట్టి నీళ్లు తాగి వచ్చేసరికి బ్యాగులో ఉన్నటువంటి బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తి దొంగలించినారని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సీసీ ఫుటేజీ ఆధారంగా దొంగ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు స్థానిక విజయపురి టౌన్ ఎస్.ఐ జి.ముత్తయ్య తెలిపారు.

## ఘనంగా ఎదుర్కోలు మహోత్సవం....



.. రాజాపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

రేణిగుంట రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవాల మూడవరోజు మంగళవారం శ్రీ స్వామి అమ్మవార్ల ఎదుర్కోలు మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు వైదిక నిర్వాహకులు మంగళగిరి నవీన్ ఆచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు బృందం రెండు బృందాలుగా విడిపోయి ఎదుర్కోలు మహోత్సవాన్ని నిర్వహించారు. వైదిక కార్యక్రమ నిర్వాహకులు మంగళగిరి నవీన్ ఆచార్యులు ఇతర అర్చక బృందం కార్యక్రమాన్ని చేపట్టగా ఆలయ ట్రస్ట్ సభ్యులు పూజల్లో పాల్గొన్నారు. దాతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఆలయాన్ని పచ్చని తోరణాలు పూలమాలలు విద్యుత్తు దీపాలతో అందంగా అలంకరించారు. నేడు కళ్యాణ మహోత్సవం మహోత్సవం : ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు సాయంత్రం శ్రీ మహాలక్ష్మీ గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల తిరు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అద్భుతంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు ట్రస్టు సభ్యులు చెప్పారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు గొట్టం రాఘవేంద్ర గుప్తా, కూర బద్రీనాథ్ గుప్త, ఎస్. నాగిరెడ్డి, కె. ఎల్లారెడ్డి, ఎస్. శ్రీనివాస రావ్ కుటుంబ సభ్యులు, భక్తులు, దాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ పై రాజకీయం తగదు

రాజాపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

యూరియా బుకింగ్ పై రాజకీయం తగదని ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడోత్ విఠల్ నాయక్ అన్నారు. మంగళవ్వార రాజాపేట మండల కేంద్రంలో మాట్లాడుతూ యాప్ ద్వారా యూరియా బుకింగ్ వద్దంటూ టిఆర్ఎస్ పార్టీ రైతులను గందరగోళం చేయడం తగదన్నారు భారతదేశం కానీ తెలంగాణ గాని శాస్త్రీయ న్న గా సాంకేతికంగా ఎదుగుతున్న దేశాల్లో ముందున్న తరుణంలో డిజిటల్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసే విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే టిఆర్ఎస్ వాళ్లు పరిస్థితుల తగ్గట్టు అర్థం చేసుకోలేకపోతున్నారన్నారు. గతంలో రేషన్ బియ్యం ఒక బుక్కులో రాసి సంతకం



రిజిస్టర్లు తీసుకునే విధానం ఉండేదని, మారుతున్న తరుణంలో కంప్యూటర్ ఫింగర్ ద్వారా ఐరిష్ ద్వారా రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలు అర్థం చేసుకొని కొనసాగుతున్నారని రైతులకు యూరియా విధానంలో కూడా అదే సాంకేతికతో ఏ రైతయినా క్యూ లైన్ లో గంటల తరబడి నిలబడకుండా వ్యవసాయ పనిని చేసుకుంటూ ఆన్లైన్ బుక్కు ద్వారా కావలసిన యూరియ బుక్ చేసుకుని వచ్చి తీసుకపోతురు నిమిషాలలో ఈ విధానాన్ని అవలంపరుస్తుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు యాప్ ను రద్దు చేయమనడం విడ్డూరంగా ఉన్నదన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకుల కు జ్ఞానోదయం కావాలని విరుచుకుపడ్డారు

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు.

తుర్కపల్లి ,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్సై తకియోద్దీన్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఆయన వివరాలు తెలుపుతూ డిసెంబర్ 11న గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశ సందర్భంగా తుర్కపల్లి మండలం ధర్మారం గ్రామంలో పోలింగ్ లెక్కింపు కేంద్రంలో లెక్కింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత కొంతమంది వ్యక్తులు చట్ట విరుద్ధంగా గుంపులుగా గుమ్మికూడి తిరిగి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పోలింగ్ లెక్కింపు కేంద్రంపై దాడి చేయడానికి ప్రయత్నించి పోలీసులపై రాళ్లు రువ్వి భయాందోళన సృష్టించి ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించి, ప్రజాశాంతికి భంగం కలిగించారని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం మంగళవారం 8 మంది నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ,శాంతి భద్రతలను కాపాడాలని కోరారు

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రతిభ చాటిన జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినిలు

చింతపల్లి.ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోలో గత మూడు రోజులుగా నిర్వహించిన సిఎంకప్ 2వ ఎడిషన్ ఎడిషన్ రాష్ట్రస్థాయి బాలికల వాలీబాల్ టోర్నమెంట్‌లో నల్గొండ జిల్లా జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. ఈ రాష్ట్రస్థాయి పోటీలలో నల్గొండ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన చింతపల్లి మండలం వింజమూరు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు యాచారం పూజ, అలంపల్లి తేజశ్విని అద్భుతమైన ఆటతీరుతో జట్టు విజయానికి కీలక పాత్ర పోషించి, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు. వారి సమన్వయం, క్రీడాస్ఫూర్తి, కృషి రాష్ట్ర స్థాయిలో అందరి ప్రశంసలను అందుకుంది. ఈ విజయంపై జిల్లా యువజన క్రీడా అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు విద్యార్థినులను అభినందించారు. విద్యార్థులను ప్రతిభావంతమైన క్రీడాకారిణులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రెహానాను జిల్లా అధికారులు ప్రత్యేకంగా కొనియాడారు. ఆమె కృషివల్లే పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారని, ఈ విజయంతో నల్గొండ క్రీడా రంగంలో మరొక మైలురాయిని సాధించింది. గ్రామీణ ప్రాంతాల నుండి రాష్ట్ర స్థాయికి ఎదుగుతున్న బాలికల ప్రతిభ అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్



నడిగూడెం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

మండలంలోని వల్లాపురం గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచి కేశగాని సరిత తనిఖీ చేశారు. పౌష్టికాహారాన్ని అందించే విషయాన్ని అంగన్వాడీ టీచర్స్, ఆయాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా మెనూ ప్రకారం అందించాలన్నారు. చిన్నారులతో చదివించారు. వారి సామర్థ్యాలను పరిశీలించారు. చదవడం రాయడంలో సామర్థ్యాలను పెంచుకోవాలని సూచించారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## హామీల అమలులో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్



ఆలేరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

సర్పంచ్ ఎన్నికలు మునిసిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకుడు నీరటి చంద్రమోహన్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి యువతను మోసం చేసిందన్నారు. హామీల వర్షం కురిపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం తప్ప అభివృద్ధి విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మహిళలకు నెలకు ..2500 అందిస్తామని, చదువుకున్న విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని ప్రకటించి ఆ హామీలను నిలబెట్టుకోలేదని ఆయన విమర్శించారు. యువతకు, మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి న్యాయం చేసిందని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు కళ్యాణ్ యాదగిరి గౌడ్, కంటి రవి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.




## కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో యువకుడు మృతి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:



రోడ్డు పక్కన దిమ్మెలపై కూర్చున్న వ్యక్తిని కారు బలంగా ఢీ కొట్టడంతో యువకుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన షేక్ చాంద్‌పాషా 30సం. రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు గుమ్మడవల్లి గ్రామంలోని బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న దిమ్మెలపై కూర్చొని పళ్ళు తోముకుంటుండగా కొండమల్లేపల్లి నుండి నల్గొండకు వెళుతున్న ఎర్టిగా కారు డ్రైవర్ అతివేగం నిర్లక్ష్యంతో దిమ్మెలపై కూర్చున్న షేక్ చాంద్‌పాషాను బలంగా ఢీకొట్టడంతో ఎగిరి రోడ్డుపై పడ్డాడు. దీంతో ఆ యువకుడి తీవ్రగాయాలై రక్తస్రావం జరిగింది. చుట్టుపక్కల వాళ్ళు గమనించి 108కి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, యువకుడి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ షేక్ చాంద్‌పాషా మృతి చెందాడు. మృతుడికి భార్య, నాలుగేళ్ళ కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ ముత్యాలమ్మబజార్‌కు చెందిన పులకర వెంకటయ్య అనే వ్యక్తి తన యొక్క బైక్ పైన కొండమల్లేపల్లికి పనిమీద వస్తుండగా మార్గమధ్యలో బాపూజీనగర్ గ్రామంవద్ద చేరుకున్న సమయంలో ఒక కుక్క అకస్మాత్తుగా రోడ్డుపైకి రాగా, దాని తప్పించే క్రమంలో రోడ్డు పక్కన డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో తీవ్రగాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులుచికిత్స నిమిత్తం అతడిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్సకై హైదరాబాదులో టిఎక్స్ హాస్పిటల్ తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య పులకర వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## యూనివర్సిటీ పోటీలకు ముఖేష్ ఎంపిక



కొండమల్లేపల్లి, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:

ఢిల్లీలో జరగనున్న ఆల్ ఇండియా యూనివర్సిటి బాక్సింగ్ పోటీలకు మండల పరిధిలోని కోలుముంతల్ పహాడ్ గ్రామానికి చెందిన ముదిగొండ ముకేష్ ఎంపికయ్యారు. సోమవారం మిర్యాలగూడలో జరిగిన ఇంటర్ యూనివర్సిటి బాక్సింగ్ పోటీలలో గెలుపొంది తాను ఈ పోటీలకు ఎంపికయినట్లు ముఖేష్ తెలిపారు. ముకేష్ ప్రస్తుతం నల్గొండలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. ప్రభుత్వం, దాతలు సహకరించినట్లయితే తాను ఆల్ ఇండియా పోటీలలో కూడా మంచి ప్రతిభ కనబరుస్తానని అన్నారు. గతంలో మండల మాజీ ఎంపిపిదూదిపాల రేఖశ్రీధర్ రెడ్డిల ఆర్థిక ప్రోత్సాహంతో తాను ఈ బాక్సింగ్ పోటీలలో ప్రతిభ కనబరుస్తున్నానని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**చిట్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలో ఓ శుభకార్యానికి ఫోటోలు తీసేందుకు వెళ్లిన తిరుమల గిరి కి చెందిన ఫోటోగ్రాఫర్ మధు పై మద్యం మత్తులో దాడి చేసి, కెమెరాలను ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని చిట్యాల మండల ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు దేవనబోయిన సైదులు యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఫోటోగ్రాఫర్ పై దాడికి నిరసనగా ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికీ హాని చేయకుండా తన వృత్తిలో నైపుణ్యతను చాటుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ఫోటోగ్రాఫర్లపై దాడి చేయడం అమానుషమన్నారు. దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ఐకి పిటిషన్ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముప్పా సుఖేందర్ రెడ్డి, ఆవుల ఆనంద్, చొప్పరి లింగస్వామి సిలువేరు కృష్ణ, నూనె యాదిగిరి, చిర్రబోయిన రవి, గంజి వేణు,గుండాల లింగస్వామి,ఎద్దు శేఖర్,జటంగి శేఖర్ అవిశెట్టి మల్లేష్,మూడుదుడ్ల శ్రీకాంత్, శ్రీధర్, బేక్కంటి సతీష్, మునగాల శ్రీకాంత్,శ్రీరామోజు నరేష్, చిర్రబోయిన రమేష్,పంగరేక్క ప్రణయ్లు తదితరులు ఉన్నారు.

## అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేక పూజలు

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 24**



మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డెగోని నరసింహ్మా నాగమణి దంపతులు వారి కుమారుని వివాహ నిశ్చయం సందర్భంగా మండలంలోని మాంద్ర గ్రామంలో ఉన్నటువంటి తమ తోటలో నెలకొల్పబడినటు వంటి ఎల్లమ్మ-ఉప్పలమ్మ పండగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీలకతీతంగా స్నేహభావంతో నార్కెట్పల్లి మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలతో కలిసి ఆశీర్వాదాలు పొందారు. భక్తుల రద్దీతో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు పుల్లెంల ముత్తయ్య, సిపిఎం నాయకులు కొప్పు శ్రవణ్, పుల్లెంల అచ్చాలు, నార్కెట్పల్లి ఒకటవ వార్డు సభ్యులు వడ్డీగోని రామలింగం,గౌడ సంఘం నాయ కులు పుల్లెంల శ్రీనివాస్, వేముల నరసింహ, వేముల సత్తయ్య, వేముల వెంకన్న, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేడ బోయిన శ్రీనివాస్, పుల్లెంల కృష్ణ, వీరేశం, పలు పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు స్వామి వారి మాస కల్యాణం

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 24**

నార్కెట్పల్లి మండలంలోని చిన్న తుమ్మలగూడెం మాంద్ర శివారులో గల అనంత స్వర్ణ గిరి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి, శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారి దేవాలయంలో నేడు శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి మాస కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుందని ఆలయ నిర్వాహకులు, శ్రీ భక్త రామదాసు సేవా సమితి అధ్యక్షులు ఉంద్రా లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవం లో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు. కళ్యాణం లో పాల్గొనదలచిన భక్తులు కమిటీ సభ్యులను సంప్రదించాలని, ఆసక్తి గలవారు అన్నదాన కార్యక్రమంలో సహకరించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849383621 నంబర్ పై సంప్రదించాలని కోరారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 24**



మహాత్మా గాంధీ విశ్వ విద్యా లయంలో, బయో కెమిస్ట్రీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న పల్లా మురళీ మోహన్ రాష్ట్ర స్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచి హైదరాబాద్ లో వచ్చే నెల మార్చి 6, 2026న ప్రారంభం కానున్న 7వ జాతీయ స్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. ఆయన తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నారు.కాగా ఇలా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం మురళీమోహన్ కి మూడవ సారి. గతంలో ఒడిషా లోని భువనేశ్వర్, ఉత్తరప్రదేశ్ లోని లక్నో లలో జరిగిన పోటీలకు కూడా రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయ ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, సహచర అధ్యాపకులు, విద్యార్థులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## భాస్కర్ల బావిలో ఉచిత పశు వైద్య శిబిరం

**కట్టంగూర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండలం పరిధిలో భాస్కర్లబావి గ్రామంలో పశు సంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచ్చిత గర్భకోశ వ్యాధి నిర్ధారణ శిబిరం గ్రామ సర్పంచ్ యన్న మోనిక వెంకట్ రెడ్డి ప్రారంభించారు. పరీక్షలు నిర్వహించి 25 గేదేలకు 2 ఆవులకు నివారణ కోసం ఉచితంగా మందులు, 25 దూడలకు నట్టల నివారణ మందు, 120 పశువులకు గాలి కుంటు టికాలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ ద్వారా అధిక పాల దిగుబడి నిచ్చే మేలు జాతి దూడలను పొంది రైతులు ఆర్థికంగా అభివృద్ధి కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మండల పశువైద్య అధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలు రైతులు వినియోగించుకోవాలని ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో నైనా పశుసంవర్ధక శాఖ సేవలు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సి రెడ్డి, వార్డు సభ్యులు జి.శేఖర్, సూపర్ వైజర్ బండ సాయి, గోపాలమిత్రులు చేరుకు శ్రీనివాస్, కావటి యాదగిరి, సిబ్బంది పజ్జూరి రేణుక, రైతులు బుచ్చిరెడ్డి, మాధవ రెడ్డి పాల్గొన్నారు.




## కుమ్మర సంఘం నాయకుల పరామర్శ

**చిట్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు తాడూరు చంద్రం తండ్రి తాడు వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సంఘం రాష్ట్ర నాయకులు తాడూరు వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం, జిల్లా కన్వీనర్ రాధారప బిక్షపతి, కో కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి గణేష్, చిట్టిమల్ల దశరథ, నిదానంపల్లి వెంకటస్వామి, కంచర్ల రాము, శ్యాంప్రసాద్, ఏలిజాల వెంకన్న, పాకాల దినేష్, అరూరి సత్తయ్య, మిడిదొడ్డి కృష్ణమూర్తి తదితరులున్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరిక

**డిండి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త,**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర మాజీ కార్యదర్శి, డిండి గ్రామ వాస్తవ్యులు పున్న దినేష్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సమక్షంలో మంగళవారం బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బిజెపిలో చేరి సమాజ సేవకు పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు జి.మనో హర్ రెడ్డి, బిజెపి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏ.టీ.కృష్ణ, నల్నగతుల వెంకటయ్య, బాధ మోని సాయి గౌడ్, అమృత్ ముదిరాజ్, తవిటి సందీప్, వావిళ్ల శ్రీశైలం, భాస్కర్, నోముల వినోద్, నల్లగంతుల అన్వేష్ పాల్గొన్నారు.

## చిన్నారులకు సేవా కానుక

### మన గ్రామం మన పాఠశాల అంటూ ముందుకు వచ్చిన దాతలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 24** మన ఊరు మన పాఠశాల దీని అభివృద్ధికి మనమే ముందు ఉండాలి అంటూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దాతలు ముందుకు వస్తున్నారు. మంగళవారం నార్కెట్ పల్లి మండలంలోని గోపలాయపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ రాచకొండ భాస్కర్ దాతృత్వంతో విద్యార్థులకు బెల్ట్, టై, షూస్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. చిట్యాల లో వైద్యవృత్తిని కొనసాగిస్తూ తమ సొంత గ్రామాన్ని విస్మరించకుండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ముందుకు రావడం సర్వత్ర అభినందనీయమైంది అని స్థానిక సర్పంచ్ మచ్చ జయసుధ ముత్యాలు అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాచకొండ భాస్కర్ విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందజేశారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించడానికి ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మచ్చ జయసుధ ముత్యాలు, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ దార యాదయ్య, మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, వార్డు సభ్యులు దేశగాని రమేష్, గోసుల సుదర్శన్, నర్రా నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు. విద్యార్థులకు ఉపయోగపడే ఈ సేవా కార్యక్రమం గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంది.



# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

**: అదనపు కలెక్టర్ శ్రీనివాస్**



**నల్లగొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. పదవ తరగతి పరీక్షల ఏర్పాట్ల విషయమై మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇందుకుగాను ఆయా శాఖల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపును ఇచ్చిందని, తర్వాత పరీక్షకు హాజరయ్యే వారిని ఎట్టి పరిస్థితులలో అనుమతించరని తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు 109 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో రెగ్యులర్,ప్రయివేట్ విద్యార్థులు మొత్తం కలుపుకొని 19835 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రధాన ద్వారం వద్ద తనిఖీకి మనుషులను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించడం జరగదని, అందువల్ల పరీక్ష కేంద్రం వద్ద క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రం పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన బస్సులు నిర్వహించాలని, విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పంచాయతీ అధికారి శానిటేషన్ చూడాలని, మిషన్ భగీరథ అధికారులు తాగునీరు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ ప్రథమ చికిత్స సౌకర్యాలతో ఏఎన్ఎం లను ఏర్పాటు చేయాలని, పరీక్షలు జరిగే రోజున చుట్టుపక్కల ఉండే జిరాక్స్ కేంద్రాలు అన్ని మూసివేయాలని, పరీక్షలు జరిగే రోజున మధ్యాహ్నం 1 గంట వరకు జిరాక్స్ కేంద్రాలను తెరవవద్దని ఆయన కోరారు. ఆయా శాఖల అధికారులు పరీక్ష కేంద్రాలను ముందే సందర్శించి అవసరమైన ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు

# ఉద్యోగ పెన్షనర్‌లకు ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**నల్లగొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**



నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు మరియు మంత్రివర్గము రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కొరకు అమలు చేయనున్న ఉద్యోగుల ఆరోగ్య పథకం చేపట్టడం మరియు ఉద్యోగులకు కోటి బీమా సదుపాయం కల్పించడం లాంటి, వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల జీతాలను 010 పద్దు ద్వారా చెల్లిస్తూ ప్రత్యేక డైరెక్టరేట్ ను మంజూరు చేయడం లాంటి ఉద్యోగ అనుకూల విధానాలను ప్రవేశ పెట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు, ఉద్యోగ జేఏసీ చైర్మన్ శ్రీ నాగిళ్ల మురళి టిఎన్జీవో జిల్లా కార్యదర్శి జే శేఖర్ రెడ్డి లు, అసోసియేట్ అధ్యక్షులు డి ఐ రాజు,రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహా చారి మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు, యూనిట్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు ఒక ప్రకటనలో తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగ వర్గానికి ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం కోసం తీసుకున్న నిర్ణయం వలన దీర్ఘకాలంగా ఆరోగ్యపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ సరైన వైద్యసేవలు అందక భారంగా మారిన వైద్య ఖర్చుల ను తొలగిస్తూ ఉద్యోగులు మరియు రిటైర్డ్ ఉద్యోగుల కొరకు ఆరోగ్య పథకాన్ని చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా హర్షాతి రేఖలు వ్యక్తం చేస్తూనే, ఇంకా రాబోయే రోజుల్లో 51 ఫిట్మెంట్ తో 1.7.2023 నుండి అమలు అయ్యేలా పిఆర్సి, పెండింగ్ డి ఏ ల మంజూరు, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లుల బకాయిలు జమ లాంటి సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా టీఎన్జీవో సంఘం పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ జేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్న జిల్లా మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# 28న మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



**దేవరకొండ,పిబ్రవరి 24,ప్రభాత వార్త :** ఈనెల 28వ తేదీన వరంగల్ లో జరుగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం దేవరకొండ ప్రభుత్వా సుపత్రిలో జరిగిన మెడికల్ కాంటాక్ట్ కార్మికుల సమావేశంలో పల్లా దేవేందర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏళ్ల తరబడి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికు లుగా పనిచేస్తున్న నేటికి పర్మినెంట్ కు నోసుకోలేదని నేటికీ శ్రమదోపిడికి గురవుతున్నారని కావున ఆసుపత్రి కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేకున్నా అరకొర వేతనాలతో ఏజెన్సీ కాంట్రాక్టర్ల శ్రమ దోపిడీకి గురవుతున్న ప్రభుత్వ ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ కార్మికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించడమే కాకుండా ఆసుపత్రి స్వచ్ఛతకు చిహ్నంగా నిలుస్తున్నారని అన్నారు. ఇలాంటి సిబ్బంది జీవితాలకు భరోసాగా నిలవాల్సిన ప్రభుత్వ అధినేతలు నోటితో పొగుడుతూ నొసటితో వెక్కిరించే ద్వంద ఆర్థిక విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు.ప్రస్తుతం ప్రభుత్వ వైద్యరంగంలో ఏజెన్సీల విధానం ద్వారా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బంది వేతనాలు అందిస్తున్నారని దీనిద్వారా ఏజెన్సీల కాంట్రాక్టర్లు లబ్ధి పొందుతున్నారే తప్ప ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులు వారి సంక్షేమం ప్రభుత్వ ఖజానా గణాంకాల్లో లెక్కలు తప్ప క్షేత్రస్థాయిలో కాంట్రాక్టు సిబ్బంది జీవన విధానం విధ్వంసం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఏజెన్సీల విధానం రద్దుచేసి తక్షణమే కార్పొరేషన్ ద్వారా నేరుగా కార్మికులకు జీతభత్యాల అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే హాస్పిటల్ కార్మికులకు వచ్చే వేతనాలు ఏమాత్రం సరిపోవటం లేదని టెండర్ల కాలపరిమితి ముగిసిన నేటికీ పాత టెండర్లను కొనసాగిస్తూ తక్కువ వేతనాలతో పని చేయిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే కొత్త టెండర్లు పిలిచి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల హక్కుల సాధనకై ఈ నెల 28న పడకల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభ సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలో వేలాదిమందితో భారీ ప్రదర్శన, సభను ఏర్పాటు చేస్తున్నామని కావున వరంగల్ సభకు మెడికల్ కాంట్రాక్టు కార్మికులు ఔట్సోర్సింగ్ సిబ్బంది పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డివిజన్ కోశాధికారి జే వెంకట్రాములు, మండల కార్యదర్శి ఏ మల్లయ్య, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు రామేశ్వరమ్మ ప్రణయ్ పద్మ ,లింగమ్మ భద్రమ్మ మల్లమ్మ అభిషేక్ శారద,తారమ్మ,కోటేశ్వరి కళావతి రజిత, జయమ్మ సరిత వెంకటమ్మ, షైనీ ,లక్ష్మి, గౌతమ్ మల్లికార్జున్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# సిఎం కప్ ఫుట్బాల్ రాష్ట్ర విజేతగా నల్గొండ జిల్లా జట్టు

**ఫుట్బాల్ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు**

**ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు**



**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూరల్ టు గ్లోబల్ అనే నినాదంతో గ్రామీణ క్రీడా కారులను బలోపేతం చేయడానికి, గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడలు గ్రామస్థాయి, క్లస్టర్, మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో పోటీలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ క్రమంలో గత 4 రోజుల నుండి గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో నల్గొండ బాలికల జట్టు అద్భుతమైన ప్రతిభ, నైపుణ్యంతో అన్ని జిల్లాల జట్లపై విజయం సాధించి ఫైనల్ కు చేరుకొని నిజామాబాద్ జిల్లా జట్టుపై 42 గోల్స్ తేడాతో విజయాన్ని ఖరారు చేసుకుని గోల్డ్ మెడల్ సాధించిందని జిల్లా క్రీడల అధికారి ఎండి అక్బర్ అలీ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్లేయర్స్ కు అభినందనలు తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలలో మోలిక సదుపాయాలు కల్పించాలి

**: ఏబీవీపీ.**



**దేవరకొండ, పిబ్రవరి 24,ప్రభాత వార్త :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఫిబ్రవరి 25 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్ష తరగతి గదులలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దేవరకొండ ఆర్డిఓ కి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ రేపు అనగా ఫిబ్రవరి 25 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి కావున మన దేవరకొండ నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్న విద్యార్థులు పరీక్ష రాసే గదులలో విద్యుత్ లైట్లు, ఫ్యాన్స్ , మంచినీటి వసతి లేక పరీక్ష గదులలో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతూ పరీక్షలు రాస్తున్న పరిస్థితిని విద్యార్థులు ఎదుర్కొంటున్నారు.కావున దేవరకొండ నియోజకవర్గం లో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతు న్న పరీక్ష గదులలో విద్యుత్ లైట్లు, ఫ్యాన్ మరియు మంచినీటి వసతి కల్పించవలసిందిగా కోరుకుంటున్నాము అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర జాయింట్ సెక్రెటరీ శివరామరాజు, యలమల హేమసుందర్ రాకేష్, సాయి , శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం చెల్లించే వరకు పనులను కొనసాగనివ్వం



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులు మంగళవారం ఉద్రిక్తతకు దారితీశాయి. ముంపునకు గురవుతున్న బి.ఎన్.తిమ్మాపురం గ్రామ నిర్వాసితులు భారీగా చేరుకుని రిజర్వాయర్ కట్ట నిర్మాణ పనులను అడ్డుకుని నిలిపివేశారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వాసితుల కమిటీ సభ్యులు, గ్రామస్తులు ప్రాజెక్టు ప్రాంతంలో బైఠాయించి నిరసన చేపట్టారు. తమకు రావాల్సిన పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లించే వరకు ప్రాజెక్టు పనులు కొనసాగనివ్వబోమని స్పష్టం చేశారు. నిర్వాసితులు మీడియాతో మాట్లాడుతూ, 2007లో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కింద బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం ప్రారంభమై, అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా దీని సామర్థ్యాన్ని 0.8 టీఎంసీల నుంచి 11 టీఎంసీలకు పెంచారని తెలిపారు. ప్రాజెక్టు పనులు ప్రారంభమై దాదాపు 18 సంవత్సరాలు గడిచినా, తమ గ్రామానికి సంబంధించిన పూర్తి స్థాయి నష్టపరిహారం ఇంకా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ నిర్మాణంతో బి.ఎన్.తిమ్మాపురం గ్రామానికి చెందిన సుమారు 1,862 ఎకరాల వ్యవసాయ భూములు, నివాస గృహాలు పూర్తిగా ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. పూర్వీకుల నుంచి సాగుచేస్తున్న భూములు కోల్పోతుండటంతో జీవనాధారం దెబ్బతింటోందని, కులవృత్తులు కోల్పోయి అనేక కుటుంబాలు ఉపాధి కోసం వలస వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. నష్టపరిహారం ఆలస్యమవడం వల్ల గ్రామస్తులు తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరు నిర్వాసితులు మనోవేదనతో గుండెపోటుతో మరణించగా, మరికొందరు యువకులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇప్పటివరకు ప్రభుత్వం కొంతమేర పరిహారం చెల్లించినప్పటికీ, ఇండ్లకు సంబంధించిన పూర్తి నష్టపరిహారం, పట్టా మరియు కబ్జా భూముల పరిహారం, అర్హులైన యువతకు పునరావాసం ప్యాకేజీలు ఇంకా అందలేదని తెలిపారు. పునరావాస గ్రామంలో కనీస మౌలిక వసతులు కూడా పూర్తి స్థాయిలో కల్పించలేదని, రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్యా, వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రజాప్రతినిధులు తమ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసనలో మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, చోక్ల తండా సర్పంచ్ రాజారాం, ఉపసర్పంచ్ పిన్నెం శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు, మాజీ సర్పంచ్ పిన్నెం లత రాజు, అన్నెపు రాములు, రావుల నందు, ఎడ్ల దర్శన్ రెడ్డి, జిన్న మల్లేశం, వల్దాస్ పరమేష్, దొంకేన అశోక్, పిన్నెం నారాయణ, లింగ రెడ్డి, వల్దాస్ రాజు, జిన్న నర్సింహ, పాండు, శ్రీను, కొండల్, హరిబాబు, అనిల్, బాబా, మహిపాల్, మహేష్, షబీర్ తదితరులు, నిర్వాసితుల కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్, 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు అన్ని జిల్లాల అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, విద్యాశాఖ, వైద్యశాఖ, రవాణా శాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయని, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్షా



కేంద్రంలో తాగునీరు, పారిశుద్ధం, సరిపడా ఫర్నిచర్, వెలుతురు, గాలి ప్రసరణ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ బందోబస్తులోనే జరగాలని, పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడపాలని పేర్కొన్నారు.

## పర్యాటక అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపకల్ప



**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త):**
జిల్లాలో పర్యాటక రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన పనులు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి సౌందర్య ప్రదేశాలను అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రాచకొండ కోట, భువనగిరి కోట, మహదేవ్‌పూర్, యాదాద్రి శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి దేవస్థానం, కొలనుపాక ఆలయం, మత్స్యగిరి ఆలయం వంటి ప్రముఖ ప్రదేశాలను గుర్తించి, అక్కడ పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమగ్ర ప్రణాళికను వోయంట్స్ పరిష్కార ప్రైవేటు సంస్థ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సంస్థ నిపుణుల సహకారంతో పర్యాటక ప్రదేశాల సామర్థ్యాన్ని అంచనా వేసి, అభివృద్ధి అవకాశాలను పరిశీలించి, పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయనుంది. సంబంధిత అధికారులు రెండు రోజుల్లో ప్రాథమిక ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని స్పష్టం చేశారు. ఈ ప్రణాళిక అమలుతో జిల్లాలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ధనంజనేయులు, సహాయ సంచాలకుడు ఓంప్రకాష్, పర్యాటక అధికారి రామమూర్తి, మున్సిపల్ కమిషనర్లు పోచంపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ఈ సమగ్ర ప్రణాళిక కీలకంగా మారనున్న నేపథ్యంలో, అధికారులు సమన్వయంతో పని చేసి త్వరితగతిన అమలు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆదేశించారు.

## యూరియా ఆన్లైన్ నమోదును రద్దు చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో...ఇరువైపులా కిలోమీటర్ దూరం నిలిచిన వాహనాలు.**

వలిగొండ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త
: రైతులకు కావలసిన యూరియా మొబైల్లో నమోదు చేసుకోవాలన్న నిబంధనలను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ చివరిస్తా వద్ద ధర్నా నిర్వహించి రాస్తారోకో చేశారు. రాస్తారోకో సందర్భంగా ఇరువైపుల కిలోమీటర్ వరకు వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బస్సులో ఉన్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ధర్నాస్థలికి స్థానిక తహసిల్దార్ దశరథ, ఎస్సై యుగంధర్ గౌడ్ తన సిబ్బందితో చేరుకొని ధర్నా నిర్వహిస్తున్న బి ఆర్ ఎస్ నాయకులకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు. అనంతరం వాహన రాకపోకలను కొనసాగించారు.



## భువనగిరి




## నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు.

**మోత్కూర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి ృ తెలిపారు. మంగళవారం ఆమె పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని ఆమె వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం 545 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 457 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్‌ను వెంట తీసుకురావాలని తెలిపారు. ముఖ్యంగా ఓఎంఆర్ షీట్‌లో తమ పేరు, హాల్ టికెట్ నంబర్ తదితర వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, ఎలాంటి తప్పులు ఉన్నా వెంటనే ఇన్విజిలేటర్‌కు తెలియజేయాలని సి.ఎస్. పేర్కొన్నారు. అదేవిధంగా పరీక్షల సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు తీసుకురాకూడదని హెచ్చరించారు. నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా డీవో కవిత కూడా పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ లో పారిశుద్ధ్య పనుల పరిశీలన

**మోత్కూరు పట్టణం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త;**



మున్సిపల్ కేంద్రంలోని పారిశుద్ధ్య కార్మికులు నిర్వహిస్తున్న పనితీరును మంగళవారం ఉదయం మార్నింగ్ వాక్ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న స్వయంగా పరిశీలించారు. పట్టణంలోని పలు ప్రధాన రహదారులు, మోరీలు, కాలువల వద్ద జరుగుతున్న శుభ్రత కార్యక్రమాలను ఆయన దగ్గరుండి గమనించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడిన వైస్ చైర్మన్, మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మోరీలు, కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ద్వారా దోమల వ్యాప్తి, దుర్వాసన వంటి సమస్యలను నివారించవచ్చని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ఆరా తీశారు. పని సమయంలో అవసరమైన పరికరాలు, భద్రతా సామగ్రి అందుబాటులో ఉన్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కార్మికులకు సూచించారు.

# గ్రామ పాలనలో డిజిటల్ విప్లవం

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త)**

:గ్రామ స్థాయిలో పౌరసేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. గ్రామ పాలనాధికారులు (జీపీఓలు) కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను అధికారికంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్ ద్వారా పౌర సేవల దరఖాస్తుల పరిశీలన, విచారణ, నివేదికల సమర్పణ వంటి ప్రక్రియలు పూర్తిగా పేపర్‌లెస్ విధానంలో ఆన్లైన్ ద్వారా నిర్వహించబడనున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ పరిపాలనను గ్రామ స్థాయికి విస్తరించే లక్ష్యంతో ఈ మొబైల్ యాప్‌ను రూపొందించింది. గత కొంతకాలంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఐదు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ యాప్‌ను అమలు చేసి, దాని పనితీరును రెవెన్యూ అధికారులు సమీక్షించారు.



ఈ యాప్ అమలుతో పౌరసేవల పరిష్కారం వేగవంతం కావడంతో పాటు, పారదర్శకత పెరిగి, కాగిత వినియోగం గణనీయంగా తగ్గనుంది. దరఖాస్తుల పెండెన్సీ తగ్గి, ప్రజలకు సమయానికి సేవలు అందే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ఈ మొబైల్ యాప్ వినియోగంపై జీపీఓలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి ఆర్డీవో కృష్ణ రెడ్డి, పరిపాలనాధికారి (మీసేవ) సాయి కుమార్, ఈజిల్లా మేనేజర్ జగన్ మోహన్ ప్రసాద్, జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, జీపీఓలు పాల్గొన్నారు.

# మంత్ర యంత్ర పూజల పేరుతో ఘరానా మోసం

## ప్రాణగండం ఉందని బంగారం నగదు స్వాహా

## .. నిందితుణ్ణి అరెస్ట్ చేసిన టూ టౌన్ పోలీసులు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

మంత్రాలు యంత్రాల తో రోగాలు నయం చేస్తామని ఆయుస్సు పెంచుతానంటు డబ్బు బంగారం దండుకున్న నిందితున్ని మంగళవారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. టూ టౌన్ సీఐ సోమ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం.....సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం గట్టికల్ గ్రామానికి చెందిన కోన వినోద్ కుమార్ ఆయుర్వేద వైద్యుడి గా పనిచెసేవాడు. సులభంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో అమాయకులను గుర్తించి మంత్రాలతో రోగాలను తగ్గిస్తానని నమ్మించే వాడు. పట్టణం లోని రాఘవేంద్ర కాలనీ కి చెందిన అడావత్ శిరీష, గోవింద్ దంపతులు తమ ఇద్దరు పిల్లలు అనారోగ్యం బారిన పడగా పిల్లల కాళ్ళకి మంత్రించిన కడియం వేయించారు. వారి అమాయకత్వం ఆసరా చేసుకొని గోవింద్ కి ప్రాణ హాని ఉందని, ఆయుష్షు పెరిగేందుకు



పూజ చేయాలని నమ్మించాడు. దేవతకు ముడుపు కట్టాలని వారి వద్ద 5.7 తులాల బంగారంతో 13,200 ఫోన్‌పే ద్వారా తీసుకున్నాడు. ముడుపు కట్టిన బంగారాన్ని 41 రోజులు గుడ్డలో కట్టి ఉంచాలని కండ్లు మూసుకోమని నమ్మించి అందులో నుంచి బంగారాన్ని తీసుకున్నాడు. మోసాన్ని గుర్తించిన గోవింద్ దంపతులు టూ టౌన్ పోలీసులకు పిర్యాదు చేయగా దర్యాప్తు చేసి గోవింద్ ని అదుపులో కి తీసుకున్నారు. పట్టుబడినిందితుడి వద్ద నుండి సుమారు 30 గ్రాముల బంగారు గొలుసు మొబైల్ స్వాదీనముచేసుకొని రిమాండ్ కి తరలించినట్లు పేర్కొన్నారు.

# నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

## పకడ్బందీ గా ఏర్పాట్లు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షలకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 45 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్ పేర్కొన్నారు. అన్ని కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఇంటర్ పరీక్షలు మార్చి 18 వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. ఇంటర్ పరీక్షలకు గతంలో ఉన్న ఒక నిమిషం నిబంధనలను తొలగించడం జరిగిందని ఐదు నిమిషాల సమయం సడలింపు ఇచ్చారని తెలిపారు.జిల్లావ్యాప్తంగా 27,714 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని, పరీక్ష హాజరై విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని ఆయన తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ కేటగిరీలో 11,802 మంది విద్యార్థులు, ఒకేషనల్ 2,117 ఇది విద్యార్థులు పరీక్ష హాజరుకానున్నారని, ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ 11,733 మంది విద్యార్థులు ఒకేషనల్ 2,248 మంది విద్యార్థులు హాజరుకానున్నారు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం డిఇసి కమిటీ తో పాటు హై లెవెల్ కమిటీ ఏర్పాటు చేశామని, ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా డిఐఈఓ కన్వీనర్ గా ఎస్ పి సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఇద్దరు సీనియర్ ప్రిన్సిపాల్ తో పాటు మరో ఇద్దరు ప్రిన్సిపాల్ తో డిఇసి కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాలు జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, జిరాక్స్ సెంటర్,యాజమాన్యాలకు తెలియజేయడం జరిగిందన్నారుమిర్యాలగూడలో ఏడు పరీక్ష కేంద్రాలుఈనెల 25 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు మిర్యాలగూడలో ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని చర్చి రోడ్డు లోగల కేఎల్ఎన్ జూనియర్ బాలుర కళాశాల, హనుమాన్ పేటలో గల కేఎల్ఎన్ బాలికల (సాకేత) కళాశాల, శ్రీ అరోరా జూనియర్ కళాశాల, సినాప్సి జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాల, మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట బైపాస్ గాయత్రీ నగర్ వద్ద గల గిరిజన గురుకుల జూనియర్ కళాశాల లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలలో మోలిక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులు కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని అధికారులు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక చీఫ్ సూపరిడెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ల లను సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.

# సమర్ధవంతంగా సర్వే నిర్వహించారు

**సబ్ కలెక్టర్. మిర్యాలగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

పట్టణ ప్రాంత భౌగోళిక సమాచారం, పట్టణ భూములు, ఆస్తుల హక్కులు కల్పించే నక్షా (నేషనల్ జియో స్పెషియల్ నాలెడ్జి బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్)భూ రికార్డుల హక్కులు కల్పించడానికి సమర్ధవంతంగా సర్వే నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కోరారు. మంగళవారం సబ్ కలెక్టరేట్ లో నక్ష గురించి రెవిన్యూ, ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్, మునిసిపల్ మునిసిపల్ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపడుతున్న ఒక ఫ్లాగ్‌షిప్ పథకం అన్నారు. ఈ పథకం ద్వారా పట్టణ ప్రాంతాల్లోని భూములు, ఆస్తులపై భౌగోళిక సమాచార ఆధారిత కడాస్ట్రల్ సర్వే నిర్వహించి, వ్యవసాయ భూముల తరహాలోనే పట్టణ భూములకు కూడా హక్కుల రికార్డు (రికార్డు అఫ్ రైట్స్ – ఆర్ఓఆర్) ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా 10 మున్సిపాలిటీల్లో అమలు చేయడానికి ఎంపిక చేశారని అందులో మిర్యాలగూడ మున్సిపాలిటీ ఒకటన్నారు.పైలట్ ప్రాజెక్టు కింద మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఆస్తులపై వివరణాత్మక పట్టణ సర్వే (డిటైల్డ్ టౌన్ సర్వే – డీటీఎస్) నిర్వహించి కడాస్ట్రల్ రీ–సర్వే చేపడతారు. సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెలలో విమాన సర్వే (ఏరియల్ ఫ్లైయింగ్ ) నిర్వహిస్థారన్నారు. పట్టణానికి సంబంధించిన 2డి ఆర్థో–రెక్టిఫైడ్ చిత్రాలు, 3డి భౌగోళిక డేటా రూపొందించబడుతుందన్నారు.అనంతరం సర్వే డేటా ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు జిఎన్ఎస్ఎస్ రోవర్లు, డేటా సేకరణ టాబ్లెట్ల సహాయంతో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను నిర్వహిస్తారన్నారు. సర్వేను పూర్తి చేయడానికిగాను 5 టీమ్స్ ఏర్పాటు చేశారన్నారు. పంట పొలాల సర్వే నంబర్లా సర్వేతో కొత్త ఇంటి నంబర్లు, పట్టణ భూముల సర్వే నంబర్లు వస్తాయని అన్నారు.పట్టణ ప్రజలు ఇంటికి సంబంధించిన వివరాలు తెలపాలన్నారు. నేటి నుండి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నక్షకి పట్టణ ప్రజలు పూర్తిగా సహకరించాలని మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ కోరారు.సర్వేలో మండల సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ అధికారులు వస్తారన్నారు. సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ నల్లగొండ అసిస్టెంట్ డైరెక్టర్ దేవరాజు, డిఎఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ పి.శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, టీపీఎస్ కె.అంజయ్య, టిపిబిఓ చరణ్, ఆర్ఐలు రామకృష్ణ, క్రిష్ణయ్యలు పాల్గొన్నారు.




## మిర్యాలగూడ వార్త



# వేడుక ఏదైనా.. సామాజిక సేవే లక్ష్యం

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 24ప్రభాతవార్త**



వేడుక ఏదైనా,సామాజిక సేవే లక్ష్యంగా,గ్రామ ప్రజల శ్రేయస్సే పరమావదిగా,ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ,నిత్యం ప్రజలతో మమేకమయ్యే మహిళా, మండలంలోని పాముల పాడుగ్రామ మాజీ సర్పంచ్ యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి. మంగళవారం వారి జన్మదినం సందర్భంగా గ్రామంలోని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గర్భిణీ మహిళకు, వృద్దులకు పోషకహారంతో,కూడిన పాలు, పండ్లు, చీరలను ఆంద చేసినట్లు.కార్యక్రమం ఏదైనా, పదిమందికి సహాయం చేయాలనేదే వారి తపన అని తెలిపారు. కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సత్య నారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింత కాయల సైదులు, గ్రామపెద్దలు మహి ళలు తదితరులున్నారు.

# నడికుడి రెండవ రైల్వే లైనుకు రైతులు సహకరించాలి



**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

బీబీనగర్ నుండి నడికుడి వరకు రెండవ లైను నిర్మాణం కొరకు భూ సేకరణ లో భాగంగా రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి మండల పరిధిలోని పగిడిపల్లి, బొమ్మయిపల్లి, ఆనాజిపురం, నందనం , నాగిరెడ్డి పల్లి, బొల్లేపల్లి గ్రామాలకు సంబంధించిన రైల్వే లైను పరిధిలోని భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడారు. అదనంగా నిర్వహించే రైల్వే లైను పరిధిలోని వివిధ గ్రామాల రైతులు రెవెన్యూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్, గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపి వేత

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

నూనావత్ తండా సబ్‌స్టేషన్‌లో 11 కే.వి ఇంటర్ లింక్ మరమ్మతు పనులు చేపడుతున్నట్లు దామరచర్ల ఏఈ అమర్ సింగ్ మంగళవారం తెలిపారు. మరమ్మతు పనుల సందర్భంగా నునావత్ తండా, కొండ్రపోల్, కేశవపురం, రాంకీ ఫీడర్ల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రైతులు,గృహ, వ్యాపార సంస్థలకు కలిగే అసౌకర్యం గుర్తించి సహకరించాలని అన్నారు.

# నేరేడుచర్లలో శ్రీ సంత్ సేవాలాల్ 287వ జయంతి

## ఘనంగా బోగ్ బండార్

నేరేడుచర్లఫిబ్రవరి 23 ప్రభాతవార్త

నేరేడుచ ర్లలో మంగళవారం గిరిజన ఐక్యవేదిక నాయకుల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ నందు భోగ్ బండార్ కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు నేరేడుచ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1739 ఫిబ్రవరి 15న ఆంధ్రప్రదేశ్‌లోని సేవాగఢ్ (గుత్తి సమీపం)లో జన్మించిన సేవాలాల్, అహింసా సిద్ధాంతం, ప్రకృతి ఆరాధన, స్త్రీ గౌరవం, సమాజ సేవ వంటి మహోన్నత విలువలను బంజారా జాతికి బోధించి ఆచరణలో చూపించిన ఆదర్శ పురుషుడని పేర్కొన్నారు, ఆయన బోధనలు యావత్స మాజానికిమార్గదర్శకమని:హింసను త్యజించండిస్త్రీలను గౌరవించండిజంతు బలులను నివారించండిప్రకృతిని కాపాడండివరకట్నానికి వ్యతిరేకంగా పోరాడండిగోర్ బోలి భాష,



సంప్రదాయాలను రక్షించండిబలహీనులకు తోడుగా నిలవండిబంజారా జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, మూఢనమ్మకాల నుండి విముక్తి కల్పిస్తూ, అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు ,హైదరాబాద్‌లోని బంజారా హిల్స్ ప్రాంత చరిత్ర కూడా బంజారా సమాజంతో ముడిపడి ఉందని. సేవాగఢ్ నుండి పోహారాగఢ్ వరకు ఆయన ఆధ్యాత్మిక యాత్ర బంజారా సమాజానికి చిరస్థాయిగా నిలిచిందని.తెలంగాణ ప్రభుత్వం కూడా సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా గుర్తించి ప్రతి సంవత్సరం



ఘనంగా నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఐక్యవేదిక నాయకులుఆర్ కోటేశ్వరావు నాయక్ బి మంగమ్మ కోటి నాయక్ రామావత్పాండు నాయక్ ఎల్ శ్రీను నాయక్ ఆర్ కిరణ్ నాయక్ బి సైదా నాయక్ ఆర్ నరి నాయక్ ఏ అంజి నాయక్ ఆర్ మంగ్య నాయక్ ఏ అంజి నాయక్ బి నాగరాజు ఆర్ సైదమ్మ సైదా నాయక్ బి శ్రీధర్ నాయక్ ఆర్ మేఘ్య నాయక్ ఆర్ నరేష్ నాయక్ ఆర్. శ్రీ రాములు నాయక్ వాలియా నాయక్ సైదా నాయక్ టోప్రా ఏ శ్రీధర్ బంజారా మహిళలు తదితరులు పాల్గొన్నారు




# శ్రీస్వయంభూకు 45లక్షల 43వేల 657రాబడి

మేళ్ళచెరువు ఫిబ్రవరి 24ప్రభాతవార్త:

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో మంగళవారం మహాశివరాత్రి కళ్యాణమహోత్స వముల, బ్రహ్మోత్స వముల తిరునాళ్ళ జాతర హుండీలను లెక్కింపుచేసారు. భక్తుల కానుకలు హుండీల ద్వారా 12 లక్షల 38వేల 647 దర్శనం టిక్కెట్ల ద్వారా 15లక్షల 71వేల 460, తైబజారు ద్వారా 10 లక్షల 68వేల 550, కొబ్బరికాయల, ప్రసాదముల అమ్మకం హక్కుల పాటద్వారా 6లక్షల 65వేలు మొత్తం మీద మహాశివరాత్రి సంధర్భముగా దేవాలయమునకు 45లక్షల 43వేల 657 రూపాయలు రాబడి వచ్చిందని దేవాదాయ శాఖ



అధికారులు తెలిపారు. ఇదికాక మహాశివరాత్రి సంధర్భముగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రభుత్వము నుంచి 1కోటి రూపాయల నిధులు ఇప్పించారు. మొత్తంమీద ఈ మహాశివరాత్రికి ఆలయమునకు 1కోటి 45 లక్షల 43వేల 657 రూపాయలు నిధులు సమకూరాయి. ఈ కార్యక్రమా లలో అసిస్టెంట్ కమీషనర్ భాస్కర్, తహశీల్దార్ నూకల రాజేంధర్రెడ్డి, స్థానిక సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ వెండ్లి లచ్చయ్య్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, వేదపండితులు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేశ్ శర్మ, ధర్మకర్తలు వరగాని నాగరాజు, బీసం రామసైదులు, కందుల రాజారావు, ముడెం శ్రీనివాసరెడ్డి, బారెడ్డి వెంకటరెడ్డి, ముడెం అంజిరెడ్డి, బుస్సా రామారావు, వేముల వెంకటనారాయణ, సంగెం రామక్రిష్ణ, బేతా రవీంధర్రెడ్డి, చినపంగు దేవమణి, మక్కా యలమంద, బాణోతు లక్ష్మా, కూర్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితో పాటు జాతర కమిటీల సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు మరియు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్పందనలో ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



నేరేడుచర్ల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు నేరేడుచర్ల స్పంధన జూనియర్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పరీక్షా కేంద్రం అడిషనల్ చీఫ్ సూపర్నెంట్ ప్రవీణ్ రెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష గదులలో డ్యూల్ డెస్క్ మీద హాల్ టికెట్ల నెంబర్లు పొందుపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొలిరోజు తెలుగు, సంస్కృత పరీక్షకు 193 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షకు మొత్తం 12 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షకు హాజరుకావాలని,నిమిషం అలస్యమైనఅనుమతించబడదని తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ సూపర్నెంట్ వీరన్న, డిపార్ట్మెంట్ ఆఫీసర్ రమే ష్, కళాశాల అధ్యాపకులు వెంకటరెడ్డి, అంజనేయులు, నాగ ప్రసాద్, నగేష్, శ్రీధర్, ప్రభాకర్,లింగా రెడ్డి,సైదిరెడ్డి,సతీష్,శ్రీనివాసచారీ ఉన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరానికి అన్ని ఏర్పాటు పూర్తి



హుజూర్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త

హుజూర్ నగర్ పట్టణం లోని టౌన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధ వారం అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా జిల్లా ఎస్పీ కె.నరసింహ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని లైసెన్స్ డ్రైవర్లకు ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సిఐ జి చరమంద రాజు, ఎస్సై బండి మోహన్ బాబు లు తెలి పారు. మంగళవారం టౌన్ హాల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాట్లను కోదాడ డీఎస్పీ శ్రీని వాస రెడ్డి పరిశించారు. అనంత రం వారు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని సిమెం ట్ పరిశ్రమల ట్రాన్స్ పోర్ట్, లారీ అసోసియేష న్, ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్, క్యాబ్ డ్రైవర్ అందరికీ ఈ శిబిరంలో అను భవజ్ఞులైన సీనియర్ కంటి వైద్య నిపుణు లతో వైద్య పరీక్ష లు నిర్వహించి అవసరమయినవారికి ఉచితం గా మందులు, కళ్ళ అద్దాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని డ్రైవర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## ఘనంగా హనుమాన్ చాలిసా పారాయణములు

మేళ్ళచెరువు ఫిబ్రవరి 24ప్రభాతవార్త:

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదాభూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో, శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారంహనుమాన్ల్చిసా పారాయణములు, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహ న కృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, పాల్గొన్నారు.

## పేద మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ




హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణాని కి చెందిన పేద మహిళ కాకి అర్పిత కు దాత ఊరే ఇందిరా దంప తులు మంగళవారం వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ల ఆధ్వర్యంలో సాయిబా బా కళ్యాణ మండపం లో రూ 7,000 విలువగల కుట్టు మిషన్ అందజేశారు. అలాగే మరో పేద కుటుంబం నరసింహులు కు 25 కేజీల బియ్యం, కూరగాయలు అంద జేశారు. ఈ కార్యక్రమం లో తమ్మన సుజాత నాగేశ్వర రావు, వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ కరాలపాటి పాపారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు వీరవెల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు, కోశాధికారి కాలంగి నరసింహారావు, వనితా క్లబ్ లెజెండ్ జోనల్ అధ్యక్షురా లు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంక టేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెచ్చా శ్యామల, కోశాధికారి ఆరేటి వెంకటలక్ష్మి, త్రిపురమళ్ళ అంజయ్య, కామిశెట్టి శేఖర్ ఉప్పలంచు సతీష్, బూరుగు శ్రీనివాసరావు, చేపూరి అనంత రాములు, నరసింహారావు, దయాకర్, ప్రవీణ్, పెండ్యాల నాని, మట్టపల్లి శ్రీమన్నారాయ ణ, రాధ, పద్మావతి, శ్రీదే వి, గర్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రిని కలిసిన మదర్ డైరీ పాలకవర్గం



రాజాపేట ,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి తోపాటు పాలకవర్గం మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినికలిశారు. మదర్ డైరీ ని నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు కు హాండ్ ఓవర్ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి స్పందించి మదర్ డైరీ ని ఎన్ డి డి పి కి అప్పగిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు .రైతులు అధైర్య పడవద్దు అని ,రైతుల బిల్లులను ఎన్ డి డి బి ద్వారా పంపిణీ చేస్తామని తెలిపినట్లు అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,మందుల సామిల్, వేముల వీరేశం ,విజయ డైరీ చైర్మన్ అమిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ అగ్రగామిగా నిలుపుతాం

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ మున్సిపాలిటీ అన్ని రంగా ల్లో అభివృద్ధి చేసి జిల్లాలో అగ్ర గామిగా మారుస్తామని మున్సి పల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లి కార్జునరావులు అన్నారు 8వ వార్డు గోవిందపు రం అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళ వారం పాలకవర్గం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజల సమస్యల పరి ష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కౌన్సిలర్ కోల ఉదయభాను ఆధ్వర్యంలో మున్సిపల్ పాల కవర్గ సభ్యులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు.

# అశ్వవాహనంపై విహరించిన స్వామి

## విద్యుత్ కాంతుల్లో వెలిగిన యాదాద్రి

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

సమస్త లోకాలకు అమృతాన్ని పంచి దుష్ట శిక్షణ చేయడానికి పెళ్లికొడుకుగా ముస్తాబైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు ఆలయ తిరువీధుల్లో భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాల నడుమ విహరించి భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి నిర్వహించిన స్వామి అమ్మవార్ల ఎదుర్కోలు మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జగన్మోహిని అలంకారంలో దివ్య దర్శనం... ఉదయం వేళ స్వామివారు జగన్మోహిని అలంకారంలో భక్తులకు సాక్షాత్కరించి అపారమైన ఆధ్యాత్మికానందాన్ని ప్రసాదించారు. ఈ అలంకార సేవలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులు విశేషంగా శోభాయమానంగా దర్శనమిచ్చారు. ప్రధాన అర్చకులు, వేద పండితులు హారతులు సమర్పించి వేదమంత్రాల మధ్య సేవలను నిర్వహించారు. భక్తులు ఈ దర్శనాన్ని చూసి తాను నమ్మిన భక్తులకు స్వామి ఎల్లప్పుడూ అండగా ఉంటాడుఅంటూ భక్తిశ్రద్ధలతో కొనియాడారు. అశ్వవాహనంపై పెళ్లికొడుకుగా ఊరేగిన స్వామి....సాయంకాలం స్వామివారు అశ్వవాహనంపై పెళ్లికొడుకుగా ముస్తాబై ఆలయ తిరువీధుల్లో ఊరేగారు.





అర్చకులు, రుత్వికులు, పారాయణికులు వేదమంత్రాలు, రామాయణం, మహాభారతం, భాగవతం పారాయణాలు చేస్తూ స్వామివారిని ఎదుర్కోలు మహోత్సవానికి తీసుకువచ్చారు. భాజా భజంత్రీలు, కోలాటాలు, నాట్య ప్రదర్శనలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ సేవలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మాటలు చలోక్తులతో అలరించిన ఎదుర్కోలు మహోత్సవం.... ఎదుర్కోలు మహోత్సవంలో స్వామి అమ్మవార్ల సేవలను ఎదురెదురుగా ప్రతిష్ఠించి, అమ్మవారి తరపున ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, స్వామివారి తరపున ప్రధాన అర్చకులు పాల్గొన్నారు. స్వామివారి శౌర్య పరాక్రమాలు, అమ్మవారి అందచందాలు, కరుణామృతాన్ని పొగుడుతూ చలోక్తులు, చమత్కారాలతో కార్యక్రమాన్ని ముందుకు నడిపారు. ఈ కార్యక్రమం భక్తులకు వినోదభరితమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. విద్యుత్ దీపాలతో శోభాయమానమైన ఆలయ ప్రాంగణం.... ఎదుర్కోలు మహోత్సవం సందర్భంగా ఆలయ రాజగోపురం, ప్రాకారాలు, మండపాలు, తిరువీధులు, గర్భాలయం అన్నీ విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. భక్తులు "జై నారసింహ,జై జై నారసింహ అంటూ జయధ్వానాలు చేస్తూ స్వామివారి సేవల్లో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవానికి శుభముహూర్తం ఖరారు... స్వామి అమ్మవార్ల దివ్య కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం రాత్రి 9:15 గంటలకు శుభముహూర్తంగా నిర్ణయించారు. ఈ మహోత్సవానికి తిరుమల తిరుపతి దేవస్థానం, భద్రాచలం దేవస్థానం అధికారులు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. భారీగా తరలివచ్చిన భక్తులు....ఎదుర్కోలు మహోత్సవం, జగన్మోహిని అలంకారం, అశ్వవాహన సేవలను తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. తిరువీధుల్లో గంటపాటు సాగిన స్వామి అమ్మవార్ల ఊరేగింపు భక్తుల హృదయాలను భక్తిరసంతో నింపింది. స్వామివారి దివ్య కళ్యాణ వేడుకలను తిలకించేందుకు భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## కంచి పట్టుచీరలను దేవస్థానముకు అందజేసిన భక్తుడు



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):**

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మదా నరేంద్ర దంపతులు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి సుమారు లక్ష రూపాయల విలువైన వెండి జరీతో మేసిన రెండు కంచి పట్టు చీరలను అలాగే ఒక పట్టు పంచెలను యాదగిరి గుట్ట దేవస్థానం ఈవో భవాని శంకర్ కు అందజేశారు. ఈ చీరలను తాము స్వయంగా మగ్గంపై నేసినట్టు దంపతులు తెలిపారు. అంతేకాక ఈ దంపతులకు జాతీయ చేనేత అవార్డు లభించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నటరాజు సీతారామాచార్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు



**తుర్కపల్లి ,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టబడిన ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ జెస్సీ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయుట వలన కలిగే ఉపయోగాలను వివరించారు.125 మంది రైతుల నేల ఆరోగ్య కార్డుల పంపిణీ చేసినట్లు తెలిపారు .రైతు పొలాల్లో ఉన్న భూసారము ఫలితాలు, పోషకాలు పరిమాణం తక్కువ లేదా ఎక్కువగా ఉన్నాయో అని తెలుస్తుందని, ఈ కార్డులో ఉన్న ఫలితాలను బట్టి రైతు ఎంత ఎరువులు వేసుకోవాలని తెలుస్తుందని అన్నారు. ఆ భూమి ఏ పంటకు ఉపయోగపడుతుందో తెలుస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయము అనేది రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడకుండా దేశి ఆవు పేడ, మూత్రం ఆధారంగా సాగు చేసే పద్ధతి, జీవామృతము, బీజామృతం వాడటం,

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**రాజాపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ (2019-2024) ఆధ్వర్యంలో మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2019 నుంచి 2024 వరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహించిన మాజీ సర్పంచులు అప్పులు చేసి, వడ్డీలకు డబ్బులు తెచ్చి పనులు పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు బిల్లులు చెల్లించబడలేదని తెలిపారు.బిల్లులు రాక అనేకమంది మాజీ సర్పంచులు తీవ్ర ఆర్థిక



ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు కూడా జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదవీకాలం ముగిసి దాదాపు రెండేళ్లు అయినా చెల్లింపులు జరగకపోవడం బాధాకరమన్నారు. 15వ ఫైనాన్స్, ఎస్. ఎఫ్. సి , ఎస్.డి.ఎఫ్ , సీడీపీ ,"మన ఊరు-మనబడి" పథకాల కింద చేసిన పనులకు సంబంధించిన తీర్మానాలు, ఎం బి లు, రికార్డులు పూర్తిగా ఉన్నప్పటికీ చెల్లింపులు నిలిచిపోయాయని చెప్పారు. అప్పులపై వడ్డీలు పెరుగుతున్న నేపథ్యంలో, మాజీ సర్పంచుల బిల్లులు చెల్లించే విధంగా పంచాయతీ కార్యదర్శులకు వెంటనే జీవో ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఈ మేరకు సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ తెలిపారు.




## పాడి పశువుల ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చు



**తుర్కపల్లి ,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

పాడి పశువుల ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని రాజపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 విభాగం విద్యార్థులు క్యాంపును నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడి పశువుల ద్వారా ఎలా ఆదాయాన్ని పొందవచ్చని, వాటి పాల ఉత్పత్తిని పెంచవచ్చునని, పశువుల ఉత్పత్తిని పెంచవచ్చని, పశువులకు ఎటువంటి మేత వేయడం ద్వారా అధిక లాభాలు దిగుబడి వస్తాయని రైతులకు వివరించారు. రైతుల సమస్యలను, సందేహాలను అడిగి పరిష్కార మార్గాన్ని పొందే విధంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ కనక బాలరాజు ,వాలంటీర్స్, రైతులు పాల్గొన్నారు

## రహదారు లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వాణి భరత్ గౌడ్



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా కొండకిందగల రహదారులను నూతన చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన వాణి భరత్ గౌడ్ స్థానికంగా ఉన్న రహదారులను పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి ఆయన బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకు రహదారులను పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అదేవిధంగా రహదారులను శుభ్రపరిచే క్రమంలో మాస్కులు ధరించి శుభ్రం చేయాలని అరిశుద్ధ్య కార్మికులకు ఆమె మాస్కుల ను అందజేశారు. రహదారుల పక్కన కంప చెట్లు, మురికి గుంటలు లేకుండా శుభ్రం చేయాలని ఆమె ఆదేశిం చారు. వారి వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## క్రీడాకారులకు కిట్లు అందజేత...

**ఆలేరు, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :**

ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన క్రీడాకారులకు యువతకు శాలివాహన సంఘం మండల ఉపాధ్యక్షులు శనిగరం హరీష్ 3000 రూపాయలు విలువ చేసే వాలీబాల్, నెట్ కిట్లను మంగళవారం అందజేశారు. యువతకు క్రీడా కిట్లతో సహాయ సహకారాలు అందించినందుకు గ్రామ ప్రజలు అభినందించారు. తన వంతు సహాయంగా గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని గ్రామ ప్రజలు కోరారు ఈ కార్యక్రమంలో రాహుల్, రాజు, అనిల్, సునీల్, శ్రీను, భరత్, నరేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# యజమానులు మైనర్ వ్యక్తులకు వాహనాలు ఇవ్వరాదు

నరసింహ , ఎస్పి .

సూర్యాపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించాలనీ జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ తెలిపినారు, త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ చేయటం నిషేధమని, మైనర్ వాహనం నడిపి పట్టుబడిన సందర్భాల్లో వాహన యజమానిపై కూడా కేసు నమోదు చేయబడుతుందని హెచ్చరించారు. వాహన యజమానులు మైనర్ వ్యక్తులకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ వాహనం నడిపినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రమాదాలు వాహన యజమానితో పాటు ఇతర వ్యక్తులకు కూడా నష్టం కలిగించే అవకాశముందని, కాబట్టి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఎస్పీ సూచించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు విశ్రుత అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. ప్రజలు పోలీసులతో భాగస్వామ్యమైన రోడ్డు నియమాలు పాటించాలి అన్నారు.లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, నంబర్ ప్లేట్ దాచడం లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యాన్ని సృష్టించే విధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొందరు వాహనదారులు నంబర్ గుర్తించలేని ఫ్యాన్సీ డిజైన్ లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు మరియు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలి, ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రజ భద్రత కొరకు జిల్లా వ్యాప్తంగా నిరంతర తనిఖీలు చేపడతామని తెలిపారు.

## సూర్యాపేట



## ఎస్‌హెచ్‌జీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



మోతె, ఫిబ్రవరి 24 ప్రభాత వార్త.

.మోతె మండల కేంద్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల కోసం నిర్మించనున్న భవనానికి మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల సమావేశాలకు, శిక్షణా కార్యక్రమాలకు భవన నిర్మాణం ఎంతో ఉపయోగకరమని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోసపాటి అనురాధ, ఉప సర్పంచ్ బొక్క ఉపేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెలుగు వీరన్న, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు సామ పెద్ద రాంరెడ్డి, బొక్క వీర రెడ్డి, కట్ల వెంకట్ రెడ్డి, బొడ్డు సోమయ్య, గడ్డం రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల పై విద్యార్థులు ప్రజలను చైతన్య పరచాలి

మద్దిరాల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

:జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు మండలం లో వారం రోజులపాటు నిర్వహించనున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం అరైవ్ అలైవ్ లో భాగంగా మద్దిరాల పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం నాడు మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు ఎస్ ఐ వీరన్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వీరన్న మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను ప్రమాద మరణాలను నివారించడం కోసం ముందస్తు జాగ్రత్తలు అవగాహన మార్గమని తెలిపారు. విద్యార్థులు రోడ్డు భద్రత పట్ల ప్రమాదాల నివారణ పట్ల చుట్టుపక్కల ప్రజలకు తల్లిదండ్రులను చైతన్యవంతం చేయాలని కోరారు. ప్రయాణ



సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని వాహనాలకు అన్ని రకాల అనుమతి పత్రాలు కలిగి ఉండాలని నంబర్ ప్లేట్లను మార్చడం చేయకూడదని సూచించారు. వీటిపై పక్క ప్రజలకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కుంచమర్తిలో విద్యుత్ ప్రజాబాట

సమస్యల పరిష్కారానికి అధికారుల హామీ

జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త):



కుంచమర్తి గ్రామంలో మంగళవారం నిర్వహించిన విద్యుత్ ప్రజాబాట కార్యక్రమంలో గ్రామ ప్రజల నుంచి విద్యుత్ సంబంధిత సమస్యలను అధికారులు స్వీకరించారు. ప్రజాబాటలో భాగంగా సర్పంచ్ మేడి వీరస్వామి, ఉపసర్పంచ్ అలుగుబెల్లి భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.మండల అదనపు ఇంజనీర్ ఆదే శ్రీనివాసరావు, ఏఈ శ్రీకాంత్ గ్రామంలో పర్యటించి విద్యుత్ సమస్యలను పరిశీలించారు. గ్రామంలో ఉన్న లోపాలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ పాల్ రాజ్, లైన్ మెన్ వీరభద్రం, నాగార్జున, శ్యాంసుందర్ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం టు హైదరాబాద్ బస్సులు పునర్దించాలని వినతి

. తిరుమలగిరి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త.

హైదరాబాదు నుండి అన్నారం వరకు గతంలో నడిచిన బస్సు ను పునరుదించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి మరియు టి జి ఎస్ ఆర్ టి సి శాఖ మంత్రి కి తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామ సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ మంగళవారం నాడు వినతిపత్రం సమర్పించారు. గతంలో అన్నారం నుండి హైదరాబాద్ వరకు 20 సంవత్సరాల క్రితం బస్సు సర్వీసు ఉండేది. కానీ, ఇప్పుడు ఆ బస్సు సర్వీసు నిలిపివేయబడింది. దీని వల్ల మా ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.కావున, మీ చొరవతో అన్నారం నుండి హైదరాబాద్ వరకు బస్సు సర్వీసును మరల ప్రారంభించవలసిందిగా మనవి చేశారు. మీరు ఈ



విషయంలో చొరవ తీసుకుంటే మా ప్రాంత ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వారు మంత్రికి తెలియజేశారు.అదే కాకుండా మా ప్రాంత అభివృద్ధికి సహకరించాలని మంత్రిని కోరారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## రామన్నగూడెంలో రైతు నమోదు కార్యక్రమం నిర్వహన

జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త):

జాజి రెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం రైతు నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతుల వివరాలను సేకరించి నమోదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కర్నాటి వెంకన్న రైతులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి గణేష్, ఏఈఓ శోభారాణి, ఉపసర్పంచ్ రవిందర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు మాగి మీనాక్షి , మర్రి లతీఫ్, తవిటి సైదులు, శారద నాగరాజు, ముదావత్ తనేష్, స్రవంతి, రైతులు పాల్గొన్నారు.



## టోల్ ప్లాజాలో వీడ్కోలు సమావేశం

మోతె, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త..



మండలము లోని సింగరేణి పల్లి టోల్ ప్లాజాలో సిఐటియు, ఎస్‌టియు, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రిద్ధి-సిద్ధి అసోసియేషన్‌కు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ నెల 15న కాంట్రాక్ట్ ముగియడంతో యూనియన్ తరఫున యాజమాన్యాన్ని సత్కరించారు.యూనియన్ అధ్యక్షుడు మారపంగు రామాంజనేయులు మాట్లాడుతూ నూతన మణిదీప్ ఎంటర్‌ప్రైసెస్ సంస్థ సిబ్బంది జీతాలు పెంచి, ఎన్‌హెచ్‌ఏఐ నిబంధనల ప్రకారం సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రమాదాల సమయంలో అంబులెన్స్ సహాయంతో బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు.కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మాదాసు సైదులు, దాసోజు రవీంద్రచారి, వల్లోజు శ్రీను, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి రవిబాబు, కార్యదర్శి కాపర్‌బోయిన సతీష్, జాయింట్ సెక్రటరీ చెట్ల మల్లయ్య, సహ కార్యదర్శి పిడమర్తి దుర్గప్రసాద్, కోశాధికారి సోంపంగు పాపారావు,పాల్గొన్నారు.

## చిన్నారి మృతికి కారణమైన దుండగులకు కఠినశిక్ష విధించాలి:

జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త):



నాగర్‌కర్నూల్ జిల్లాలో కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా చాకలి (రజక) కులస్తులపై జరిగిన దాడిలో రెండు నెలల చిన్నారి మృతి చెందడం పట్ల జాజిరెడ్డిగూడెం రజక సంఘం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం జాజిరెడ్డిగూడెం రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తమైంది.సంఘం మండల అధ్యక్షులు తాడూరి యాదగిరి మాట్లాడుతూ, ఈ అమానుష ఘటనకు కారణమైన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్వపల్లి మండల కేంద్రంలో చిన్నారి మృతికి నివాళులు అర్పించిన వారు, బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తాడూరి ఆంజనేయులు, మురళి, భద్రయ్య, నలుగురి రాము, మర్రిపల్లి మల్లికార్జున్, శ్రీకాంత్, సత్యనారాయణ, నాగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల కుప్పగా మారిన గ్రామ పంచాయతీలు

### నూతన పాలకవర్గాలకు నిధులు కేటాయించాలి
### :సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

**రామన్నపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

కేంద్ర,,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు కనీసం నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తే గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ విమర్శించారు. మంగళవారం వెల్లంకి గ్రామంలో రఘురామ ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జహంగీర్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల నుండి గ్రామపంచాయతీలకు పైసా విదల్చకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడి పోయిందని, ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించి చేతులు దులుపుకుంటే ఎలా అని ఎద్దేవా చేశారు. కనీసం గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో గ్రామపంచాయతీలు కాలమెల్లదీస్తున్నాయని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు లక్షల రూపాయలు తమ చేతుల్లో నుండి ఖర్చు పెడుతూ అప్పుల పాలవుతున్నారని వాపోయారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అన్న విషయాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ విస్మరిస్తున్నాయని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు పూర్తి స్థాయిలో విడుదల చేయటంలో కేంద్రంలో




ఉన్న బీజేపీ చేస్తున్న నిరక్ష్యం సరికాదాన్నారు. ఈ కార్యక్రమంలోరైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్, జంపాల అండాలు, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, మండల కమిటి సభ్యులు ఆవనగంటి నగేష్, గన్నెబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్, గొరిగే సోములు, వేముల సైదులు, బావండ్లపల్లి బాలరాజు, నీల ఐలయ్య, బోడిగే రజిత, ఎండీ రషీద్, తొలుపునూరి శ్రీనివాస్, దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహా, మేడబోయిన శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, పులి బిక్షం, మునికుంట్ల లెనిన్, తాళ్లపల్లి జితేందర్, పావిరాల మత్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు అమ్మ ఒడి వాహనల సేవలను ఉపయోగించుకోవాలి

### జిల్లా డిఎంహెచ్ఓ మనోహర్



**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

జిల్లా పరిధిలోని గర్భిణీలు అమ్మ ఒడి వాహనాల సేవలను ఉపయోగించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి మనోహర్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం 108, 102 అమ్మఒడి వాహనాల సేవలపై రివ్యూ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు అందుతున్న ఎమర్జెన్సీ సేవలపై, 102 అమ్మఒడి వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రమాద సమయాలలో అప్రమత్తంగా వ్యవహరించి ప్రజలకు మరింత సేవలు అందజేయాలని సూచించారు. ప్రతి ఒక్క గర్భిణీ 102 వాహన అమ్మబడి సేవలను వినియోగించుకోవాలని ప్రమాద సమయాలలో అత్యవసరానికి 108 అంబులెన్స్ సర్వీస్ లను ప్రజలందరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో102,108 కోఆర్డినేటర్, ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ సలీం, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**పోచంపల్లి, ఫిబ్రవరి24, ప్రభాత వార్త:**



మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 23వ వార్షిక బ్రహ్మోత్సవాలో భాగంగా శుక్రవారం రోజున స్వామివారి కల్యాణ మహోత్సవము అంగారంగా వైభవంగా జరిగింది, ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి గుంతకంట్ల జగదీశ్వర్ రెడ్డి, సినీనటుడు శివాజీ, మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, దేవాలయ చైర్మన్ కోట పుష్పలత మల్లారెడ్డి, గట్టు పాండురంగారెడ్డి ,పడమటి మహిపాల్ రెడ్డి, కోట అజిత్ రెడ్డి ,నూకల లింగస్వామి యాదవ్ ,రంగం మధు గుప్తా, కోట భూపాల్ రెడ్డి, కోట సత్తిరెడ్డి ,కట్కూరి శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల చారి ,కోట మధు మోహన్ రెడ్డి, కోట రంగారెడ్డి, మంచాల నవీన్, మేకల తిరుమలేష్ యాదవ్,సిరిపంగి రాములు, పట్నం పారిజాత ,కర్నాటి భార్గవి, దారెడ్డి ఐశ్వర్య, చుక్క మంజుల, ఆవుల మాధవి తదితరులు పాల్గొన్నారు

## దుండగులకు కఠిన శిక్ష విధించాలి

**మోత్కూరు పట్టణం, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):**

కుర్మెర జాతరలో రజక సామాజిక వర్గానికి చెందిన చిన్నారి హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి చిత్రపటానికి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, జాతర వంటి పవిత్ర కార్యక్రమంలో జరిగిన ఈ దారుణ ఘటన సమాజాన్ని కలచివేసిందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కేసును వేగంగా విచారించి, నిందితులకు తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ



రిజర్వేషన్ సాధన సమితి మండల పట్టణ అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, నిలిగొండ మత్స్యగిరి, స్థానిక నాయకులు బుసిగంపల సందీప్, చేతరాశి వెంకన్న, రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి మైసయ్య, కూసంపల్లి సోమనర్సయ్య, కూసంపల్లి యాకయ్య, బొడ్డుపల్లి మహేష్, బొడ్డుపల్లి శివాజీ, బొడ్డుపల్లి సర్వయ్య, అవిశెట్టి కిరణ్, బందెల రవి అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కి సంబంధించిన ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా అని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం శ్రీ వేదాంత భజన మందిరం ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో 39 వ వార్డు కౌన్సిలర్ దంతాల సాయి ప్రియ, సందీప్, 23 వ వార్డు కౌన్సిలర్ వల్దసు లక్ష్మి ్మ, శ్రీను(రెబల్) తో పాటు వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్, సామ అశోక్, సుమన్, అర్చకులు రాఘు వాచార్యులు, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజ్, ధనంజయ, రవి, వీరవెల్లి రామ్మూర్తి, బజ్జురి శ్రీనివాస్, శీల శంకర్, సత్యనారాయణ, వెంపటి నరేష్, రాచర్ల ప్రేమ్ లత, నకిరేకంటి హేమలత, గోదాదేవి తదితరులు పాల్గొన్నారు






## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**వలిగొండ ఫిబ్రవరి 24 ప్రభాత వార్త:**



నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షలకు స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని చీఫ్ సూపరిండెంట్ డాక్టర్ పరశురాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరములో 305 మంది, ద్వితీయ సంవత్సరంలో 294 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల నిఘా నీడలో నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఐదు నిమిషాల సడలింపు కూడా ఉందని, విద్యార్థులు గ్రహించి సకాలంలో హాజరై పరీక్షలు వ్రాయాలని సూచించారు. పరీక్షా సెంటర్లో మంచినీటి వసతి, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి

**బీబీనగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



మండలంలోని జైనపల్లి గ్రామంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ నక్కిర్త హేమలత గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ ఏఈ కి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో నెలకొన్న లో వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొరిగాడి చంద్రమోళి గౌడ్, వార్డు సభ్యులు బెజ్జంకి అమరేందర్ రెడ్డి, తమ్మగొండ గణేష్, దొడ్డి రజిత రమేష్, ఉగ్గి నరసింహులు, నకిర్త రాధిక, మోతే కుమార్, సల్ల అనురాధ, లైన్మెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు

**బీబీనగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



:వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం త్రాగునీటి సమస్యలు సమీక్ష నిర్వహించి, ట్యాంకులను పరిశీలించారు. నీటి సరఫరా వ్యవస్థ, పైపులైన్ల మరమ్మత్తులు, మిషన్ భగీరథ నీటి లభ్యతపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవి కిరణ్, పంచాయతీ కార్యదర్శి ఎండి జాకీర్ తదితరులు ఉన్నారు.

## కళ్యాణానికి హాజరయ్యే ప్రముఖులు

**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం లో జరుగు తున్న వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా నేడు జరిగే కళ్యాణ మహోత్సవానికి రాష్ట్రఅటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్. అలాగే స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి నర్సింగరావు తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణా రావు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొనను న్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

## పోయిన మొబైల్ ఫోన్ రికవరీ,

**రాజాపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



ఆలేరు మండలం రాజానగరం గ్రామానికి చెందిన గుండ్రాజు ప్రశాంత్ రాజు అనే వ్యక్తి రాజపేట మండలం పరిధిలో తన మొబైల్ ఫోన్ పోయినదని బాధితుడి నుండి పిటీషన్ అందగా దానిని పరిశీలించి, పోయిన మొబైల్ ఫోన్ ను సి. ఈ. ఐ. ఆర్. పోర్టల్ ద్వారా రికవరీ చేసినట్లు ఎస్సై ఎన్. లింగారెడ్డి మంగళవారం తెలిపారు. బాధితుడికి రికవరీ చేసిన మొబైల్ ఫోన్ ను అందజేసినట్లు తెలిపారు.

## కళ్యాణ మహోత్సవానికి విస్తృత ఏర్పాటు

**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**





యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా నేటి రాత్రి జరగనున్న స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవానికి దేవస్థానం అధికారులు విస్తృతమైనటువంటి ఏర్పాటు చేశారు. కళ్యాణ మండపం ప్రత్యేక అలంకారాలు తయారు చేశారు మండపానికి ఎదురుగా ప్రత్యేకమైన గ్యాలరీలను ఏర్పాటు చేశారు మీడియాకు టికెట్ తీసుకునే భక్తులకు స్థానికులకు విఐపి లకు ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేసినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు వివాహం పూర్తయిన తర్వాత ఏ విధమైన జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని దేవస్థానం అధికారులు తెలిపారు అలాగే హలో వివాహంలో ఎటువంటి పవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పోలీసు వారితో సంప్రదింపులు చేసుకుంటామని దేవస్థానం అధికారులు తెలిపారు ఇచ్చే ప్రముఖుల కోసం ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివాహాన్ని దూరం నుంచి చూసిన భక్తుల కోసం ప్రత్యేక ఎల్ఈడీ లను, స్క్రీన్ లను, ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. వివాహ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక చర్యలు చేపట్టేమని అధికారులు తెలిపారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా విస్తృతమైన చర్యలు

**కారేపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా విస్తృతమైన చర్యలు తీసుకుంటున్నామని రావోజీ తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ అన్నారు. సింగరేణి మండలంరావోజీ తండ గ్రామంలో సర్పంచ్ ఎస్ డి ఎఫ్ 5 లక్షల రూపాయల నిధులతో మంజూరైన సిసి రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. పంచాయతీలో అంతర్ రహదారులు పూర్తిగా సీసీ నిర్మాణాలు ఎమ్మెల్యే సహకారంతో పూర్తయ్యేలా ప్రయత్నిస్తానని అన్నారు. ప్రధానంగా రహదారులపై వరద నీరు నిల్వ ఉండకుండా బయటకు వెళ్లే విధంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తా ఉన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూస్తానన్నారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సాధించామని పంచాయతీ ట్రాక్టర్ లో చెత్తాచెదారం వెయ్యాలని సూచించారు. పరిసరాల పరి శుభ్రత పైనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు.

# మానవ తప్పిదాలతోనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు

**జీవితంలో క్రమశిక్షణగా ఉంటే ఉన్నత స్థానాలకు చేరుతారు.**

**మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపవద్దు.. కె.నరసింహ , ఎస్పి .**

**సూర్యాపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలు నివారించడం, రోడ్డు ప్రమాదంలో ఏ ఒక్కరు మరణించకుండా సురక్షితంగా గమ్యం చేరడం, రోడ్డు భద్రతా నియమాలు తెలియ జేయడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యం లో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహాఉద్యమం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు. అరైవ్ అలైవ్కార్యక్రమంలో భాగంగా పట్టణం లో గల శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నందు విద్యార్థులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై రోడ్డు భద్రత నివారణ చర్యల గురించి మాట్లాడారు. జీవితంలో క్రమశిక్షణ ఉంటే ఉన్నత స్థానాలకు చేరుతారు. రోడ్డు పై క్రమశిక్షణ ఉంటే సురక్షితంగా గమ్యానికి చేరుతారు.విద్యార్థులు బాధ్యతగా ఉండాలి రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించడంలో, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో విద్యార్థులు ఆదర్శంగా, ప్రచారకర్తలుగా ఉండాలి అన్నారు. మానవ తప్పిదాల వల్ల అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఏ ఒక్కరూ రోడ్డు ప్రమాదంలో ప్రాణం కోల్పోకూడదు అనేది పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు. ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలతో సురక్షిత గమ్యం సాధ్యం అవుతుంది అన్నారు, డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపవద్దు, మైనర్ డ్రైవింగ్ తో మీకు ఎదుటి వారికి ప్రమాదం సంభవిస్తుంది అన్నారు. రోడ్డుకు లెఫ్ట్ సైడ్




డ్రైవింగ్ ఆల్ వేస్ రైట్ అని తెలిపినారు. మనం క్షేమంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలు సాధిస్తాం. రోడ్డు ప్రమాదాల్లో వికలాంగులు అయితే జీవితం వ్యర్థం అవుతుంది, లక్ష్యం ఆవిరౌతుంది. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో వాహనం నడిపే వారు వెనక కూర్చుని ఉన్నవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి, కార్లు పెద్ద వాహనాల్లో ప్రయా ణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల వాహనం నడిపేవారు ఇతరులు కూడా ప్రమాదంలో పడతారని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని సూచించారు. అతివేగంగా వాహనాల నడపడం ప్రమాదం అన్నారు. ప్రతి వాహనానికి అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని వాహనదారుడు లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించడం గోల్డెన్ ఆవర్ ను సద్వి నియోగం చేయాలి, త్వరితగతిన ఆసుపత్రులకు చేర్చడం వల్ల క్షతగాత్రుల ప్రాణాలు కాపాడవచ్చు అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారికి బాధ్యతగా సహాయసహకారాలు అందించి ప్రాణాలు కాపాడితే రహదారి హీరోగా కీర్తించి నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుంది అన్నారు.హెల్మెట్ లేకపోతే విద్యా సంస్థలలోకి ద్విచక్ర వాహనాలు అను మతించవద్దు. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే వాహనం సీజ్ చేస్తాము. యువత నిర్లక్షంగా ఉండవద్దు, ఆదర్శంగా ఉండాలని కోరారు. సైబర్ మోసాలకు గురికావద్దు. సాంకేతికత అభివృద్ధి చెందిన కొద్దీ సైబర్ మోసగాళ్లు కొత్త తరహాలో ప్రజలను మోసగించి ఆర్థిక నష్టాలు కలిగిస్తున్నారు, అపరిచితులు ఏదైనా బహు మతులు ఉన్నాయని ఆశ చూపితే అత్యాశకు పోవద్దు వ్యక్తిగత సమాచారం అపరిచితులకు ఇవ్వవద్దని సూచించారు. ఇంటర్నెట్ నందు నకిలీవెబ్సైట్, దర్శన మిస్తున్నాయని వాటిల్లో వ్యక్తిగత సమాచారాన్ని పంచు కున్నట్లయితే అవి సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లి ఆర్థిక నష్టాలు కలుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఇంటర్నెట్ సద్వినియోగం చేసుకోవడంలో సామాజిక మాధ్యమాలు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్ వాట్సప్ వంటివి వినియోగించేటప్పుడు నకిలీ వాటిని గుర్తించాలని వీటికి వచ్చే సందేశాలను అనుసరించి పెట్టు బడులు పెట్టవద్దని ఉద్యోగాలు ఇప్పిస్తా మంటే డబ్బులు కట్టవద్దని కోరారు. మొబైల్ పోతే సీఈఆర్ నందు ఫిర్యాదు చేయాలి. విద్యార్థులు ఎవరైనా వారి యొక్క మొబైల్ ను పోగొటు ్టకున్నట్లయితే వెంటనే సీఈఐఆర్ నందు ఫిర్యాదు నమోదు చేయాలని దీని ద్వారా పోయిన మొబైల్ ను గుర్తించవచ్చు అని అన్నారు. గత సంవత్సర కాలంగా 1500 పైగా మొబైల్స్ ను గుర్తించి బాధితులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఎస్పీ గారి వెంట స్థానిక ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, కళాశాల ప్రిన్సిపల్ ముత్యాలరావు, కళాశాల సిబ్బంది శ్రీనివాస్, వెంకన్న, నాగరాజు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక మార్పులతో వ్యవసాయంలో లాభాలు

**తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకుంటే ఖర్చులు తగ్గడంతో పాటు లాభాలు పెరుగుతాయని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్తో నడిచే ట్రాక్టర్తో పాటు ఆధునిక వ్యవసాయ పరికరాలను ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. విద్యుత్ ఛార్జింగ్తో నడిచే ట్రాక్టర్లు ఇంధన వ్యయాన్ని తగ్గించడమే కాకుండా పర్యావరణానికి మేలు చేస్తాయని తెలిపారు. ఆధునిక పరికరాల వినియోగంతో వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని పేర్కొన్నారు. రైతులు కాలానుగుణ మార్పులను స్వీకరించి సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం, ఉపసర్పంచ్



ఉయ్యాల నరేష్, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, వార్డు సభ్యులు పాకాల దినేష్, మర్రి పూలమ్మ శంకర్, యాదవ్ సంఘం అధ్యక్షుడు బొడ్డు శ్రీను, కురుపాటి లింగయ్య, అంతటి వెంకన్న, నకిరేకంటి వెంకన్న, అయితరాజు శేషయ్య, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బావిలో పడి వృద్ధుడు మృతి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**



మేకలు మేపేందుకు వెళ్లిన ఓ వృద్ధుడు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన విషాద సంఘటన చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వనిపాకల గ్రామానికి చెందిన కట్టంగూరి అంజయ్య (70) మంగళవారం ఉదయం మేకలను మేపేందుకు గ్రామ శివారుకు వెళ్లాడు. మేకలు మేపుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కొద్దిపాటి నీరు ఉన్న బావిలో జారిపడినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఆయన తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. మృతుడికి కంటిచూపు సరిగా లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**తుంగతుర్తి . ఫిబ్రవరి 24. ప్రభాతవార్త**



మండల కేంద్రంలో నేటి నుంచి జరిగే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సిఎస్ లు మధుకర్, అరుణ తెలిపారు. మంగళవారం పరీక్ష కేంద్రాల్లో హాల్ టికెట్ నెంబర్లు వేసి మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 239 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారు. గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో236 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారు. పరీక్షకు విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# యాదాద్రిలో పెళ్లికొడుకుగా ముస్తాబైన లక్ష్మీ నరసింహుడు





యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

సమస్త లోకాలకు అమృతాన్ని పంచి దుష్ట శిక్షణ చేయడానికి పెళ్లికొడుకుగా ముస్తాబైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారు ఆలయ తిరువీధుల్లో భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాల నడుమ విహరించి భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి నిర్వహించిన స్వామి అమ్మవార్ల ఎదుర్కోలు మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

**జగన్మోహిని అలంకారంలో దివ్య దర్శనం..**

.ఉదయం వేళ స్వామివారు జగన్మోహిని అలంకారంలో భక్తులకు సాక్షాత్కరించి అపారమైన ఆధ్యాత్మికానందాన్ని ప్రసాదించారు. ఈ అలంకార సేవలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులు విశేషంగా శోభాయమానంగా దర్శనమిచ్చారు. ప్రధాన అర్చకులు, వేద పండితులు హారతులు సమర్పించి వేదమంత్రాల మధ్య సేవలను నిర్వహించారు. భక్తులు ఈ దర్శనాన్ని చూసి తాను నమ్మిన భక్తులకు స్వామి ఎల్లప్పుడూ అండగా ఉంటాడుఅంటూ భక్తిశ్రద్ధలతో కొనియాడారు.

**అశ్వవాహనంపై పెళ్లికొడుకుగా ఊరేగిన స్వామి..**

..సాయంకాలం స్వామివారు అశ్వవాహనంపై పెళ్లికొడుకుగా ముస్తాబై ఆలయ తిరువీధుల్లో ఊరేగారు. అర్చకులు, రుత్వికులు, పారాయణికులు వేదమంత్రాలు, రామాయణం, మహాభారతం, భాగవతం పారాయణాలు చేస్తూ స్వామివారిని ఎదుర్కోలు మహోత్సవానికి తీసుకువచ్చారు. భాజా భజంత్రీలు, కోలాటాలు, నాట్య ప్రదర్శనలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ సేవలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**మాటలు చలోక్తులతో అలరించిన ఎదుర్కోలు మహోత్సవం.**

...ఎదుర్కోలు మహోత్సవంలో స్వామి అమ్మవార్ల సేవలను ఎదురెదురుగా ప్రతిష్ఠించి, అమ్మవారి తరపున ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, స్వామివారి తరపున ప్రధాన అర్చకులు పాల్గొన్నారు. స్వామివారి శౌర్య పరాక్రమాలు, అమ్మవారి అందచందాలు, కరుణామృతాన్ని పొగుడుతూ చలోక్తులు, చమత్కారాలతో కార్యక్రమాన్ని ముందుకు నడిపారు. ఈ కార్యక్రమం భక్తులకు వినోదభరితమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది

**విద్యుత్ దీపాలతో శోభాయమానమైన ఆలయ ప్రాంగణం.**

...ఎదుర్కోలు మ హోత్సవం సందర్భంగా ఆలయ రాజగోపురం, ప్రాకారాలు, మండపాలు, తిరు వీధులు, గర్భాలయం అన్నీ విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. భక్తులు "జై నారసింహ, జై జై నారసింహ అంటూ జయధ్వానాలు చేస్తూ స్వామివారి సేవల్లో పాల్గొన్నారు

**కళ్యాణ మహోత్సవానికి శుభముహూర్తం ఖరారు.**

..స్వామి అమ్మవార్ల దివ్య కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం రాత్రి 9:15 గంటలకు శుభముహూర్తంగా నిర్ణయించారు. ఈ మహోత్సవానికి తిరుమల తిరుపతి దేవస్థానం, భద్రాచలం దేవస్థానం అధికారులు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు.

**భారీగా తరలివచ్చిన భక్తులు...**

.ఎదుర్కోలు మహోత్సవం, జగన్మోహిని అలంకారం, అశ్వవాహన సేవలను తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. తిరువీధుల్లో గంటపాటు సాగిన స్వామి అమ్మవార్ల ఊరేగింపు భక్తుల హృదయాలను భక్తిరసంతో నింపింది. స్వామివారి దివ్య కళ్యాణ వేడుకలను తిలకించేందుకు భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# భూ తగాదా రక్త పాతం

వదిన గొంతు కోసిన మరిది
పాలడుగు గ్రామంలో దారుణం
తీవ్ర గాయాలతో నిమ్స్‌కు తరలింపు.
. పరిస్థితి విషమంకుటుంబ విభేదాలే
ఘర్షణకు కారణమని గ్రామస్తుల వాంగ్మూలం

**మోత్కూర్ రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో భూ తగాదాలు రక్తపాతానికి దారితీశాయి. మరిది తన వదినపై కత్తితో దాడి చేసి గొంతు కోసిన ఘటన మంగళవారం గ్రామంలో తీవ్ర సంచలనం రేపింది.గ్రామస్తులు, స్థానిక నాయకులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలడుగు గ్రామానికి చెందిన బొంత అశోక్ అన్న ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. అన్న మరణానంతరం కుటుంబ భూముల విషయంలో అశోక్ అతని వదిన బొంత వెంకటమ్మ మధ్య గత కొద్ది రోజులుగా వివాదాలు కొనసాగుతున్నాయి. భూమి హక్కుల విషయంలో తరచూ వాగ్వాదాలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు తెలిపారు.మంగళవారం వెంకటమ్మ పొలం వద్ద ఒంటరిగా ఉన్న సమయంలో అశోక్ అక్కడికి చేరుకుని మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. ఆగ్రహంతో అశోక్ వెంట తెచ్చుకున్న కత్తితో వెంకటమ్మపై దాడి చేసి గొంతు కోశాడు. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే రక్తపు మడుగులో కుప్పకూలింది.విషయం గమనించిన స్థానికులు వెంటనే స్పందించి తీవ్రంగా రక్తస్రావం అవుతున్న వెంకటమ్మను తొలుత హైదరాబాద్‌లోని శ్రీకర్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం అనంతరం నిమ్స్ ఆస్పత్రికి తరలించినట్లు



పాలడుగు గ్రామ సర్పంచ్ అంతటి భగవంతు తెలిపారు.ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న మోత్కూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నిందితుడు అశోక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది.కుటుంబ ఆస్తి వివాదాలే ఈ దారుణ ఘటనకు కారణమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామంలో మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు.

# సీఎం చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం

**మార్చిలో 2,160 ఇండ్లు పేదలకు పంపిణీకి సర్వం సిద్ధం**
**చేయాలి అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ గృహాలు**
**మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



:రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదలందరికీ ఒకే చోట 2,160 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి మార్చిలో సీఎం రేవం త్ రెడ్డి ద్వారా అందిస్తాన్నామని పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళ వారం హుజూర్ నగర్ నియోజక వర్గ కేంద్రం లోని ఫణిగిరి రామ స్వామి గుట్ట వద్ద 110 ఎకరాల లో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల సము దాయాన్ని రాష్ట్ర హోజింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన మీడియా విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ 2011 లో నాడు గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయం లో హుజూర్ నగర్ నియోజకవ ర్గంలో నిరుపేద, వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లు కూలీలకు సొంత గూడు ఆశ్రయం కల్పిం చాలన్న లక్ష్యంతో 110 ఎకరాల దేవాలయ భూములను మార్కె ట్ రేటు కి కొనుగోలు చేసి పనులు ప్రారంభించామని కానీ రాష్ట్ర విభజన తర్వా త కొత్తగా ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పను లను మధ్యలోనే నిలిపివేసి ఈ ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ గా మార్చారని విమర్శించారు. తెలంగాణలో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క 14 సంవత్సరాల నా చిరకాల కోరిక ఇందిరమ్మ ఇండ్ల పనుల ను తిరిగి ప్రారంభించి పూర్తి చేసి పేద ప్రజలకు అందించడం కోసం కృషి చేశామన్నారు. ఈ గృహాల్లో 1 ఫ్లాట్ కు రూ. 6 లక్ష లు చేసి నాణ్యతతో నిర్మించిన ట్లు తెలిపారు. ఈ నివాస గృహా ల కోసం రూ 75 కోట్లతో అంత ర్గత రోడ్లు, ఎలక్ట్రిసిటీ, త్రాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటు కై ప్రభుత్వం నిధులు మంజూ రుతో పాటు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించడం జరిగింద న్నారు. హుజూర్నగర్ లోకల్ లో ఇండ్లు లేని వారికి నిరుపేదలు, మార్చి నెలలో తెల్ల రేషన్ కార్డు కలిగిన 1000 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నా మని ప్రకటించారు.అలాగే రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గంలోని పేదలకు అందించడం జరుగు తుందని ఈ ఎంపిక ప్రక్రియలో ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్, తహ సిల్దార్ లు ఉండి పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు. గృహాల మంజూరు విషయంలో అవి నీతికి, అవకతవకలకు పాల్ప డినతే కఠిన చర్యలు తీసుకోవ దం జరుగుతుందని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కే నరసిం హ, మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక దేశ్ ముఖ్, ఆర్డిఓ వీ శ్రీనివాసు లు, మున్సిపల్ కమిషనర్ డి శ్రీనివాస్, గెల్లి రవి గృహనిర్మా ణ శాఖ అధికారులు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయ కులు పాల్గొన్నారు.

# ఉగాది నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

.రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్.

**సూర్యాపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

జిల్లాలో ఉగాది నాటికి ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారులతో గృహ ప్రవేశాలు నిర్వహించాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వి పి గౌతమ్ అన్నారు.జిల్లాలో స్లాబు, తుది దశలో ఉన్న 2700 ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్లపై జిల్లా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ ఎండి విసి గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో స్లాబ్ దశలో, సగం వరకు పూర్తయిన 2700 ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేసి ఉగాది నాటికీ లబ్ధిదారులకు అందించే విధంగా సిద్ధం చేయాలని సూచించారు. అదే విదంగా పూర్తయిన ఇండ్లకు డబ్బులు చెల్లించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో పెండింగ్ పనులైన అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, ఎలక్ట్రిసిటి, డ్రింకింగ్ వాటర్ మొదలైన పనులను పూర్తిచేయాలని తెలిపారు..అనంతరం గుంపుల, సూర్యాపేట మండలంలోని కేసరంలో గల ఫేస్I, ఫేస్II ఇందిరమ్మ ఇండ్ల బ్లాకులను హౌసింగ్ ఎండి గౌతమ్, కలెక్టర్ తో కలిసి సందర్శించి పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను, అంతర్గత రోడ్లను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చైతన్యకుమార్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, సూర్యాపేట తాసిల్దార్ కృష్ణయ్య, హౌసింగ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

